www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 4 సంచిక -189 సోమవారం 26 అక్టోబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## యుద్ధమా? శాంతా?..

### ఇరాన్ విషయంలో ట్రంప్ మాటలతో పెరిగిన ఉత్కంఠ!

ఇరాన్‌పై ఆదివారం రోజే దాడి చేసే అవకాశం ఉందన్న ట్రంప్

అదే సమయంలో ఓ మంచి ఒప్పందం కూడా సాధ్యమేనని వ్యాఖ్య

'ఎపిక్ ఫ్యూరీ' పేరుతో గతంలో జరిగిన తరహా ఆపరేషన్ ఉంటుందని సంకేతం

ఇరాన్‌ను అణ్వాయుధం పొందకుండా నివారించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ

ఈ ఏడాది అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో మొదలైన ఘర్షణల నేపథ్యంలో పెరిగిన ఉద్రిక్తతలు



2లో.

## ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు

భారత బలగాలకు అందని లక్ష్యం లేదని ఎయిర్ చీఫ్ ఏపీ సింగ్ స్పష్టీకరణ

'ఆపరేషన్ సిందూర్'తో ఈ విషయం స్పష్టంగా నిరూపితమైందని వెల్లడి

స్వదేశీ ఆయుధాల శక్తి ప్రపంచానికి తెలిసివచ్చిందని వ్యాఖ్య

ఇండో-పసిఫిక్‌లో చైనా కదలికలపై నిరంతర నిఘా ఉంచామన్న ఎయిర్ చీఫ్

2047 నాటికి ఐఏఎఫ్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన దళంగా మారుతుందని ధీమా



2లో.

## ఓటు హక్కును, దేశాన్ని రక్షించుకుందాం

1న రామ్ లీలా మైదాన్‌కు భారీగా తరలిరండి

దేశ ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు

ఈ నెల 30న మాక్ పార్లమెంటు, సీఈసీ అభిశంసన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 25(ప్రజావినికిడి):** ఓటు హక్కుపై జరుగుతున్న దాడిని ఊరికే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. 'ఓటూ మీదే.. మిగతాది 2లో...

# దూసుకొస్తున్న 'అర్ణబ్'తుపాను

# హై అలెర్ట్..!

## అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు





ఏపీకి 'అర్ణబ్' తుపాను ముప్పు

అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం

తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ వేగంతో పెనుగాలులు

అప్రమత్తమైన ప్రభుత్వం, రంగంలోకి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు

తుఫాను సన్నద్ధతపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష

**(అమరావతిఅక్టోబర్ 25 (ప్రజావినికిడి):** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా బలపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక మిగతాది 2లో...

# 'మన్ కీ బాత్'. ఒక తీర్థయాత్ర

### 12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్'కార్యక్రమం







సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'..

ఇది ఒక తీర్థయాత్ర లాంటిది: 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ

సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి

శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రజావినికిడి):** కుటుంబ సభ్యుడిలా దేశ ప్రజలతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించిందన్న ప్రధాని తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

"పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. మిగతాది 2లో...

## మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే..

ప్రధాని మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

మోదీ అధికారంలోంచి దిగరంటూ పాట్నా సభలో ఓ వ్యక్తి నినాదం

నినాదం చేసిన వ్యక్తిపై ఖర్గే ఆగ్రహం

ఖర్గే తీరుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం

కాంగ్రెస్ నిరాశ, నిస్పృహల్లో ఉందని బీజేపీ నేతల విమర్శలు



2లో.

## ఎల్‌నినోతో కఠినమైన కరువు

పక్కా ప్రణాళికతో ప్రజలను కాపాడతాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో.





# 'తుమ్మిడిహెట్టి'కి అడ్డంకులు తొలగేనా ?

## నేడు తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల భేటీ

ముంబైలో ఉదయం11 గంటలకు సమావేశం..

బ్యారేజీ ఎత్తు, భూసేకరణపై చర్చించనున్న రేవంత్, ఫడణవీస్

ఆదివారం రాత్రే ముంబైకి బయలుదేరి వెళ్లిన రేవంత్‌రెడ్డి

+152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించాలని పట్టుదలగా సీఎం

అందుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించాలని కృతనిశ్చయం

భేటీలో పాల్గొననున్న ఇరు రాష్ట్రాల సాగునీటిశాఖల మంత్రులు

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రజావినికిడి):** ప్రాణహిత-చేవెళ్ల నీటిపారుదల పథకానికి గుండెకాయలాంటి తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. +152 మీటర్ల ఎత్తులో మిగతాది 2లో...

# ఏకగ్రీవాల జోరు!

## 16 మున్సిపల్ చైర్‌పర్సన్లు ఏకగ్రీవం

వీరిలో 14 మంది టీడీపీ.. జనసేన, బీజేపీ నుంచి చెరొకరు

అత్యధికంగా సీమలో 11.. పల్నాడులో 3.. ఉమ్మడి ప్రకాశంలో 2 ఏకగ్రీవం

**(అమరావతిఅక్టోబర్ 25(ప్రజావినికిడి):** స్థానిక ఎన్నికల పోరులో కూటమి జోరు చూపిస్తోంది. 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు.. మొత్తం 100 పట్టణ స్థానిక స్థానాల్లో జరుగుతున్న ఎన్నికల్లో 16 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో 14 మంది టీడీపీకి చెందినవారు కాగా.. మిగతాది 2లో...



## రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డు: కేటీఆర్

హామీలు గాలికొదిలి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శ

సీఎం రేవంత్ పాలనలో స్కామ్‌లు, అవినీతి పెరిగిపోయిందని ఆరోపణ

2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్



# దూసుకొస్తున్న 'అర్ణబ్'

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ గుప్తా, వివిధ జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులతో పాటు వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం, వైద్యారోగ్య, పౌరసరఫరాలు, పురపాలక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పక్కా ప్రణాళికతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ప్రస్తుతం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 850 కిలోమీటర్లు, కాకినాడకు 930 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న వాయుగుండం వేగంగా బలపడుతోంది. ఇది అక్టోబర్ 26 ఉదయానికి తుపానుగా, అదే రోజు రాత్రికి తీవ్ర తుపానుగా, 27వ తేదీ నాటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అక్టోబర్ 28న ఉదయం నుంచి మధ్యాహ్నం లోగా బాపట్లవిశాఖపట్నం మధ్య తీరం దాటవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం కోనసీమయానాంకాకినాడ తీర ప్రాంతంలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కొన్ని సందర్భాల్లో గాలి వేగం గంటకు 140 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించారు.

తుఫాను ప్రభావంతో అక్టోబర్ 27, 28 తేదీల్లో ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలపై గాలులు, వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. అనకాపల్లి జిల్లాలో అత్యధికంగా సగటున 292.55 మి.మీ., అల్లూరి సీతారామరాజు జిల్లాలో 281.17 మి.మీ., విశాఖపట్నంలో 253.87 మి.మీ., శ్రీకాకుళంలో 249.18 మి.మీ. వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల సగటు వర్షపాతం 95 మి.మీ.గా ఉంటుందని అంచనా వేశారు.

**చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లన్నీ వెంటనే తీరానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 10 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణకు అవసరమైన సామగ్రితో బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు.

# ఎంతటి లక్ష్యమైనా భారత బలగాలను దాటిపోలేదు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25 (ప్రజావినికిడి):**

భారత సాయుధ దళాలకు అందని లక్ష్యమంటూ ఏదీ లేదని, ఏ శత్రువైనా, ఏ ప్రాంతమైనా మన బలగాల పరిధిలోనే ఉందని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ స్పష్టం చేశారు. గతేడాది పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ఈ విషయాన్ని ప్రపంచానికి స్పష్టంగా నిరూపించిందని ఆయన అన్నారు. అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్‌తో భారత వాయుసేన (ఐఏఎఫ్) వ్యూహాత్మకంగా ముందడుగు వేసి, ఉగ్రవాదులను కోలుకోలేని దెబ్బ తీసిందని ఆయన వివరించారు.

గతేడాది మే నెలలో పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామని ఏపీ సింగ్ గుర్తుచేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 1,200 కిలోమీటర్ల వెడల్పు, 200 కిలోమీటర్ల లోతు వరకు విస్తరించి ఉన్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్దిష్ట దాడులు చేశామని తెలిపారు. ఈ దాడుల ద్వారా ఏ ప్రదేశమైనా ఐఏఎఫ్ పరిధికి అతీతం కాదని తేల్చిచెప్పినట్లు అయిందన్నారు. ఆపరేషన్‌లో ఒక్క సామాన్య పౌరుడికి కూడా హాని కలగకుండా 'జీరో కొలేటరల్ డ్యామేజ్' సూత్రాన్ని కచ్చితంగా పాటించామని ఆయన గర్వంగా చెప్పారు.

ఈ ఆపరేషన్ విజయవంతం కావడం వెనుక కేవలం ఒక ఆయుధం లేదా ఒక విమానం మాత్రమే లేదని, కచ్చితమైన ఇంటెలిజెన్స్, నెట్‌వర్క్ ఆపరేషన్స్, స్టాండ్-ఆఫ్ ఆయుధాలు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, బహుళ-స్థాయి గగనతల రక్షణ వ్యవస్థల సమన్వయం ఉందని ఏపీ సింగ్ విశ్లేషించారు.

# 'మన్ కీ బాత్'.ఒక తీర్థయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు.

దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు.

చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

# మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే..

**, అక్టోబర్ 25(ప్రజావినికిడి):**

ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన తీవ్ర వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. బీహార్ రాజధాని పాట్నాలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ తండ్రిని ప్రస్తావిస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు ఖర్గే తీరును తీవ్రంగా ఖండించారు.బీహార్ తొలి ముఖ్యమంత్రి శ్రీకృష్ణ సింగ్ 139వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సభలో ఖర్గే ప్రసంగిస్తుండగా, ప్రేక్షకుల మధ్యలో ఉన్న సంతోష్ సింగ్ అనే వ్యక్తి "మోదీ నహీ జాయేగా" (మోదీ అధికారంలోంచి దిగరు) అని గట్టిగా అరిచాడు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఖర్గే, "మోదీ కా బాప్ భీ జాయేగా" (మోదీ ఏంటి.. మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ మూడుసార్లు వ్యాఖ్యానించారు. ఆ వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు సంతోష్ సింగ్ ను చుట్టుముట్టి, చితకబాది సభా ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం ముదిరింది.

ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. "ప్రధాని మోదీపై, ఆయన తండ్రిపై దూషణలకు దిగుతూ కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు హుందాతనాన్ని కోల్పోతోంది. వరుస ఓటములతో నిరాశ, నిస్పృహల్లో ఉన్న కాంగ్రెస్ ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతోంది" అని విమర్శించారు. గతంలో మోదీ తల్లిని, ఆయన పేదరికాన్ని అవమానించారని గుర్తుచేశారు.కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా కూడా ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. "ప్రధాని మోదీకి దేశవిదేశాల్లో పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు ద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నారు. 140 కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న ప్రధానిని, ఆయన కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే" అని అన్నారు.బీజేపీ నేతలు తుహిన్ సిన్హా, గిరిరాజ్ సింగ్, నితిన్ నబిన్ తదితరులు కూడా ఖర్గే వ్యాఖ్యలను తప్పుబట్టారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై చర్చించే అంశాలు లేనప్పుడే ప్రతిపక్షాలు ఇలా వ్యక్తిగత దాడులకు దిగుతాయని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని, తగిన సమయంలో సమాధానం చెబుతారని బీజేపీ నేతలు పేర్కొన్నారు

# రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డు: కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 25 (ప్రజావినికిడి):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఒక ఏటీఎంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వరుస కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నా రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. ఇక్కడి నుంచి ఆయనకు ముడుపులు అందుతుండటమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్, తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

**రాహుల్ మౌనం వెనుక మర్మమదే**

దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అంటూ ఉపన్యాసాలిచ్చే రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 420 హామీలిచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఆయనకు పట్టడం లేదు. ఎందుకంటే ఆయనకు అందాల్సినవి అందుతున్నాయి. అందుకే ఇక్కడి స్కామ్‌లపై, ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపడం లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల గురించి భరోసా ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారిని పూర్తిగా విస్మరించారని అన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి, సంక్షేమానికి రూ. 4,000 కోట్లు కేటాయిస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ను రూ. 4,000కు పెంచుతామని, రైతులకు ఎకరానికి రూ. 15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్లతో, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని, ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ వ్యవహారాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అన్నారు. "సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే తన తమ్ముడికి కట్టబెట్టారు. అమెరికాలో ఉంటున్న మరో సోదరుడికి సంబంధించిన రూ. 1,000 కోట్ల డీల్‌పై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**2028లో కేసీఆరే మళ్లీ సీఎం**

ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రధాని మోదీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. "ఇంకో ఏడాదిన్నరలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# ఓటు హక్కును, దేశాన్ని రక్షించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటమూ మీదే' అంటూ... రాజ్యాంగాన్ని, ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కదలి రావాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజా తీర్పును కాల రాసే కుట్రలు జరుగుతున్నాయని ఆదివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "మన ఓట్లను హరిస్తున్నారు... దీన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ మౌనంగా సహించేది లేదు... ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగించారు. నిబంధనలను నీరుగార్చారు. ప్రశ్నించిన వారిపై లాఠీలతో విరుచుకుపడ్డారు. ఇప్పుడు దేశమే దీనికి సమాధానం చెబుతుంది. నవంబరు 1న దిల్లీకి తరలిరండి... 'ఓటును కాపాడుకుందాం-దేశాన్ని రక్షించుకుందాం' పేరిట చేపట్టే జన్ మార్చ్, భారీ బహిరంగ సభలో పాల్గొనండి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు... ఇలా ప్రతీ ఒక్కరూ కదలి రావాలి. ఓటూ మీదే... పోరాటమూ మీదే..." అంటూ 'ఎక్స్' వేదికగా రాహుల్ వెల్లడించారు.మరోవైపు "న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి అత్యంత ఉత్సాహంగా ప్రచారం కల్పిస్తూ, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు... రాబోయే ఏడు రోజులపాటు ఇదే దీక్షాదక్షతలను కొనసాగించండి" అని ఎద్దేవా చేశారు. నవంబరు 1న 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం ఉన్నందున ఆ రోజు సభ నిర్వహిస్తే సిక్కుల మనోభావాలు దెబ్బతింటాయని బీజేపీ పేర్కొన్న నేపథ్యంలో రాహుల్ ఇలా స్పందించారు. కాగా ఢిల్లీ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ కూడా నవంబరు 1న సభ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తోంది. పండుగ సీజన్ వ్యాపారం దెబ్బతింటుందని, నవంబరు 10వ తేదీ వరకు సభ వాయిదా వేయాలని రాహుల్‌గాంధీని కోరింది. అలాగే ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా కూడా నవంబరు 1న సభ నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తోంది. కాగా ఇండియా కూటమి నేతలు ఈ నెల 30న ఢిల్లీలోని అశోకా హోటల్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహించి సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై మాక్ అభిశంసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు

# ఇరాన్ విషయంలో ట్రంప్ మాటలతో పెరిగిన ఉత్కంఠ!

అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఇవాళే (ఆదివారం) సైనిక దాడి చేసే అవకాశం ఉందని, అదే సమయంలో ఓ పెద్ద దౌత్య ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉందని పేర్కొన్నారు. ఆయన మాటలతో రాబోయే పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఫ్లోరిడాలో మధ్యంతర ఎన్నికల్లో తన ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఇరాన్‌పై దాడి చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా అని విలేకరులు ప్రశ్నించగా.. ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. "సైనిక ప్రణాళికల గురించి నేను బయటకు చెప్పను. కానీ, బహుశా రేపే దాడి ఉండొచ్చు. నాకు ఆ అవకాశం ఉంది. అదే సమయంలో, ఓ మంచి, పెద్ద, అందమైన ఒప్పందం కుదిరేందుకూ ఆస్కారం ఉంది" అని ట్రంప్ తెలిపారు. ఇరాన్ ఒక ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, అయితే ఆ ఒప్పందానికి వారు కట్టుబడి ఉంటారా అన్నదే అసలు సమస్య అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఒకరోజు ముందే ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై గతంలో అమెరికా నిర్వహించిన సైనిక ఆపరేషన్ల పేరును ప్రస్తావిస్తూ "మరో చిన్న 'ఎపిక్ ఫ్యూరీ' ఉండొచ్చు" అని సంకేతాలు ఇచ్చారు. వారాంతంలో దాడి జరిగే అవకాశం ఉందని ఒక అమెరికా రాయబారి కూడా సూచించడం ఈ వ్యాఖ్యలకు బలం చేకూర్చింది.ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై ఉమ్మడిగా దాడులు చేయడంతో ఈ ఘర్షణ వాతావరణం మొదలైంది. అనంతరం జూన్‌లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒక తాత్కాలిక ఒప్పందం విఫలం కావడంతో అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇరాన్ అణ్వాయుధాన్ని సొంతం చేసుకోకుండా నిరోధించడమే తమ ప్రధాన లక్ష్యమని, గతంలో తీసుకున్న చర్యలు కూడా అందులో భాగమేనని ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు.

# 'తుమ్మిడిహెట్టి'కి అడ్డంకులు తొలగేనా ?

(మొదటి పేజీ తరువాయి)



ఈ బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుకూల నిర్ణయం రాబట్టేందుకు నేడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో సమావేశం అవుతున్నారు. ముంబైలోని సహ్యాద్రి గెస్ట్‌హౌస్‌లో ఉదయం 11గంటలకు ఇద్దరు సీఎంలు సమావేశమవుతారు. ఈ సమావేశం కోసం రేవంత్‌రెడ్డి ఆదివారం రాత్రే ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఈ భేటీలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఆ శాఖ ఉన్నతాధికారులతోపాటు మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి, అధికారులు కూడా పాల్గొంటారు. బ్యారేజీ నిర్మాణం, ఎత్తు, భూ సేకరణ తదితర కీలక అంశాలపై సమావేశంలో చర్చిస్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కనపెట్టిన ఈ ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లో పూర్తిచేసి తీరాలని సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలగా ఉన్నారు. 2023లో సీఎంగా అధికారం చేపట్టినప్పటి నుంచే ఆయన దీనిపై దృష్టిపెట్టారు.

**తుమ్మిడిహెట్టి కోసం పట్టువదలక ప్రయత్నాలు**

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో తుమ్మిడిహెట్టి బ్యారేజీ కీలకమైనది. గతంలో ఒప్పందాల దశలోనే ఆగిపోయిన ఈ ప్రాజెక్టును సాకారం చేసేందుకు సీఎం రేవంత్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. 2016 ఆగస్టు 23న అప్పటి తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్రతో కుదుర్చుకున్న ఒప్పందంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నీటి మట్టాన్ని +148 మీటర్లకు పరిమితం చేసింది. ఆ తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తెచ్చి తుమ్మిడిహెట్టిని పక్కనపెట్టింది. దీంతో ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు ఆశించిన స్థాయిలో సాగు, తాగునీరు అందలేదు.రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక +152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచారు. గత ఏప్రిల్ 9న నిర్వహించిన సమీక్షలో బ్యారేజీ నిర్మాణ కార్యాచరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని కోరారు. మే 6న బ్యారేజీపై చర్చలకు సమయమివ్వాలని మహారాష్ట్ర సీఎంకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. మే 26న ఫడణవీసకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయంపై స్వయంగా లేఖ రాశారు. మహారాష్ట్రతో ఉన్న పెండింగ్ అంశాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని జూన్ 11న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కూడా లేఖ రాశారు. ఆ లేఖను ప్రధాని కార్యాలయం కేంద్ర జల్‌శక్తి శాఖకు పంపింది. ఆగస్టు 5న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్‌లు ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి బ్యారేజీ ఎత్తు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని కోరారు.+148 మీటర్ల ఎత్తు వద్ద గ్రావిటీ ద్వారా ఆశించిన స్థాయిలో నీటిని తరలించడం సాధ్యంకాదని, +150 నుంచి +152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీటిని తరలించి విద్యుత్ వ్యయాన్ని తగ్గించవచ్చని తెలిపారు. దీంతో కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని, అనంతరం రెండు రాష్ట్రాల నీటి పారుదల శాఖల మంత్రులతో భేటీ ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1న కేంద్ర జలసంఘం చైర్మన్ అధ్యక్షతన అంతర్‌రాష్ట్ర సమావేశం నిర్వహించి తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్‌రాష్ట్ర అంశాలపై చర్చించారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ పుణె నిర్వహించిన బ్యాక్ వాటర్ అధ్యయనాలను తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 3న మహారాష్ట్ర జల వనరుల శాఖకు పంపించింది. +148 నుంచి +152 మీటర్ల వరకు వివిధ నీటి మట్టాల్లో ముంపు ప్రభావాన్ని చూపించే కాంటూర్ మ్యాపులను అందజేసింది. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న సీఎంల సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఏకగ్రీవాల జోరు!

(మొదటి పేజీ తరువాయి)

జనసేన, బీజేపీ నుంచి చెరొకరు ఎన్నికయ్యారు. 639 వార్డులు/డివిజన్లనూ కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది.అలాగే ఆదివారం నాటికి 4 జడ్పీటీసీలు, 32 ఎంపీటీసీ స్థానాలు కూడా కూటమి ఏకగ్రీవ ఖాతాలో పడ్డాయి. వైసీపీ సైతం 10 పట్టణ వార్డులు, 7 ఎంపీటీసీ స్థానాలను పోటీలేకుండా దక్కించుకుంది. పుంగనూరు, రాయచోటి, రాజంపేట, ప్రొద్దుటూరు, బద్వేలు, మైదుకూరు, కమలాపురం, ఆళ్లగడ్డ, పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, ఆత్మకూరు, గుత్తి, కనిగిరి మున్సిపాలిటీలు టీడీపీకి దక్కగా.. దర్శిలో జనసేన, ఎర్రగుంట్లలో బీజేపీ చైర్మన్ అభ్యర్థులు ఎన్నికయ్యారు. రాయలసీమలో అత్యధికంగా 11 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు ఏకగ్రీవం కాగా.. పల్నాడు జిల్లాలో 3, ఉమ్మడి ప్రకాశంలో రెండు ఏకగ్రీవమయ్యాయి.జగన్ అడ్డాలో.. నిన్నటి వరకు కడప జిల్లాను వైఎస్ కుటుంబానికి అడ్డాగా ప్రజలు భావించేవారు. అందుకు తగ్గట్లుగానే జిల్లాలో ఎన్నికల ఫలితాలు ఉండేవి. ఈసారి స్థానిక ఎన్నికలు మాత్రం వైఎస్ కుమారుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు గట్టి షాకిచ్చాయి. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు.. రాజంపేట (టీడీపీ-దొంతు గాయత్రి), ప్రొద్దుటూరు(టీడీపీ-నంద్యాల రాఘవరెడ్డి), బద్వేలు (టీడీపీ-దివ్యతేజ), మైదుకూరు(టీడీపీ-ధనపాల జగన్‌మోహన్).. రెండు నగర పంచాయతీలు కమలాపురం (టీడీపీ-గొంగల్‌రెడ్డి స్వప్న), ఎర్రగుంట్ల (బీజేపీ-గొర్ల మధులత) చైర్‌పర్సన్ పదవులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి.

రాజంపేటలో 32 వార్డులుండగా 14 వార్డు లు టీడీపీకి, ఒకటి జనసేనకు ఏకగ్రీవమయ్యాయి. ప్రొద్దుటూరులో 52 వార్డులు ఉండగా టీడీపీ అభ్యర్థులు 51చోట్ల, బీజేపీ అభ్యర్థి ఒకచోట ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బద్వేలులో 40 వార్డులకు గాను టీడీపీ 35, జనసేన 2 ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి. ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా పోటీలేకుండా గెలిచారు. 1న 39వ వార్డులో మాత్రమే ఎన్నిక జరుగనుంది.

మైదుకూరులో 32 వార్డులకు 17 చోట్ల టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. 15 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.కమలాపురం నగర పంచాయతీలో 23 వార్డులు ఉండగా.. టీడీపీ 22 ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఒక వార్డులో బీజేపీ ఏకగ్రీవమైంది.

ఎర్రగుంట్ల నగర పంచాయతీలో 28 వార్డులు ఉండగా టీడీపీకి 17, బీజేపీకి 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 7వ వార్డుకే ఎన్నిక జరగనుంది.

పులివెందుల మున్సిపాలిటీలో 40వార్డులు ఉంటే 19 వార్డుల్లో టీడీపీ, ఒక వార్డులో బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరో 20 వార్డులతో పాటు చైర్‌పర్సన్ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.

కడప కార్పొరేషన్‌లో 66 డివిజన్లున్నాయి. ఇందులో టీడీపీ 47, బీజేపీ 2, జనసేన 1 వార్డుల్లో ఏకగ్రీవమయ్యాయి. ఇక్కడ మేయర్ స్థానంతో పాటు మిగతా 16 డివిజన్లకు ఎన్నికలు జరగనున్నాయి.

అన్నమయ్య జిల్లా పుంగనూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి నయీం తాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడి మొత్తం 36 వార్డులూ కూటమికి ఏకగ్రీవమయ్యాయి.రాయచోటి మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా టీడీపీకి చెందిన బోనుమల ఖాదర్‌వల్లి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ మొత్తం 44 వార్డులూ కూటమికి ఏకగ్రీవమయ్యాయు.

# ఎల్‌నినోతో కఠినమైన కరువు

## పక్కా ప్రణాళికతో ప్రజలను కాపాడతాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**చుంచుపల్లి, హైదరాబాద్, అక్టోబర్ 25(ప్రజావినికిడి):**

: ఎల్‌నినో.. ప్రకృతి విపత్తు కారణంగా వచ్చింది కఠినమైన కరువని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, శక్తియుక్తులతో ఎదుర్కొని ప్రజలను కాపాడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని తన క్యాంప్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పొంగులేటి మాట్లాడారు. గడిచిన రెండేళ్లలో దేశంలోనే అత్యధికంగా పంటలు తెలంగాణలోనే పండాయన్నారు.

ప్రస్తుతం ఈ ఏడాది మొదటి పంట పూర్తయిందని.. రెండో పంటకు ఎల్‌నినో ప్రభావంతో నీటి కరువు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల ఈ ఏడాది రెండో పంట వేయొద్దని రైతులను కోరారు. సాగు చేస్తున్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శీతాకాలంలో ఉన్నా వేసవి మాదిరిగా ఎండలు విజృంభిస్తున్నాయని, భూగర్భ జలమట్టాల శాతం తగ్గిందని.. విద్యుత్ వినియోగం పెరిగిపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటా విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, ఇకనైనా ప్రతీ రూపాయి తప్పకుండా ఇవ్వాలని పొంగులేటి డిమాండ్ చేశారు.కాగా 'సర్'లో సుమారు 13 కోట్ల ఓట్లను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబరు 1న ఢిల్లీలో 20 లక్షలమందితో జరిగే నిరసన, ధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నుంచి 20వేల మంది కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. సీఈసీ తక్షణమే రాజీనామా చేయాలని, ఆయనను కఠినంగా శిక్షించాలని, తొలగించిన 13 కోట్ల ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలన్న ప్రధాన డిమాండ్లతో ఢిల్లీకి బయలు దేరుతున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రతినిధి వేగి వెంకటేష్, అశ్వారావుపేట, ఇల్లెందు, భద్రాచలం, పినపాక ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 26 అక్టోబర్ 2026

# పేరూరు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**వాజేడు,అక్టోబర్ 26,(ప్రజావినికిడి):**వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ కి కొత్తగా వచ్చిన ఎస్సైని కలవాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదబోయిన బుచ్చయ్య, వాజేడు మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అయ్యవారిపేట గ్రామ సర్పంచ్ మడకం బెనిని, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తగట్టు సాంబమూర్తి, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకులు, కార్యకర్తలతో కలిసి పేరూరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన రేఖ అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై రేఖ అశోక్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, మర్యాదపూర్వకంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో తుండే సుధాకర్, కుమ్మరి శ్రీనివాస్, గోగు నరసింహారావు, కీసరి రాజుతో పాటు పలువురు యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వృద్ధుడిపై ట్రాఫిక్ పోలీసుల దురుసు ప్రవర్తన

**74 ఏళ్ల వృద్ధుడిని అసభ్య పదజాలంతో దూషించారంటూ ఆరోపణలు**

**వాహనం తాళం చెవి,సెల్‌ఫోన్ లాక్కున్నారని కుటుంబ సభ్యుడి ఆవేదన**

**మెట్టుగూడ చౌరస్తాలో ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని విజ్ఞప్తి**



**సికింద్రాబాద్,(ప్రజావినికిడి):**
ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. మెట్టుగూడ చౌరస్తాలో 74 ఏళ్ల వృద్ధుడితో చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్ ఏఎస్ఐ ఎం.మహేందర్ అసభ్య పదజాలంతో మాట్లాడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ యువకుడు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవడంతో పోలీసుల ప్రవర్తనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**వృద్ధుడితో అలా మాట్లాడటం సమంజసమేనా.?**

యువకుడు వెల్లడించిన సమాచారం ప్రకారం, మెట్టుగూడ చౌరస్తాలో తన 74 ఏళ్ల తండ్రితో విధుల్లో ఉన్న ఏఆర్ ఏఎస్ఐ ఎం.మహేందర్ మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉందని ఆరోపించాడు. పోలీసు అధికారి విధుల్లో ఉన్నప్పటికీ ప్రజలతో గౌరవంగా మాట్లాడటం కనీస బాధ్యత అని,ముఖ్యంగా వృద్ధుల పట్ల సంయమనం, మర్యాద పాటించాలని పేర్కొన్నాడు. తన తండ్రిని అసభ్య పదజాలంతో దూషించారని, వాహనం తాళం చెవి,సెల్‌ఫోన్‌ను లాక్కున్నారని ఆరోపిస్తూ ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరాడు.
అయితే ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వీడియో, పోలీసుల వివరణ,ఇతర ఆధారాలు స్వతంత్రంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఆరోపణల్లోని వాస్తవాలను విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉంది.

**రాత్రివేళ ఆటోల్లో టిఫిన్ సెంటర్లు.. వసూళ్ల ఆరోపణలపై విచారణ ఏదీ.?**

మరోవైపు, మెట్టుగూడ చౌరస్తా పరిసరాల్లో రాత్రి సమయాల్లో ఆటోల్లో టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఒక్కో ఆటో నుంచి సుమారు రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సహకారం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

పోలీసుల విధుల్లో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం కూడా అంతే ముఖ్యం..ట్రాఫిక్ నియంత్రణ పేరుతో ఎవరినీ అవమానించకూడదు.అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. కానీ ఆ చర్యలు నిబంధనలకు అనుగుణంగా, గౌరవప్రదంగా ఉండాలి.
మెట్టుగూడ ఘటనపై నగర ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు వీడియోను పరిశీలించి, వృద్ధుడి వాంగ్మూలాన్ని తీసుకుని, సంబంధిత పోలీసు అధికారి వివరణతో సహా అన్ని అంశాలను విచారించాలని స్థానికులు కోరుతున్నారు. ఆటోల్లో టిఫిన్ సెంటర్ల నిర్వహణ, అనుమతులు, అక్రమ వసూళ్ల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయడం కాకుండా పారదర్శకంగా విచారించి నిజానిజాలను వెల్లడించడమే ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది.

# తెలంగాణ ఉద్యమకారుల హామీల అమలుపై షాద్ నగర్ లో సమావేశం



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లోని పెన్షనర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మండల, నియోజకవర్గ స్థాయి కమిటీల సభ్యులందరూ పాల్గొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, సంక్షేమం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి అవకాశాలను పరిశీలించారు.
ముఖ్యంగా కెకె కమిటినీ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. వెంకట్ రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ వెబ్ సైట్ ద్వారా ఫోటోలను,వివరాలను సేకరించడం వంటి వాటిపై అభ్యంతరం తెలిపారు.
నిజమైన ఉద్యమకారులను గుర్తించాలంటే నియోజక వర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉద్యకారులను గుర్తించి, అవసరమైతే ఇంటలీజెన్స్ ఉపయోగించి నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని తీర్మానించారు. పేపర్ కటింగ్ లు,ఫోటోలు, కేసులు అంటే ఎలా,పత్రికా విలేకరులు కూడా ఉద్యమం చేసారు. వారిని పేపర్ కటింగ్ తీసుకురమ్మంటే ఎలా తేగలరు అని ఈ సమావేశంలో ఆవేదన వెల్లిబుచ్చారు, ప్రతి ఒక్క ఉద్యమ కారుడు ఫోటోలు దిగలేదని,అలాగే అందరి పేర్లు పేపర్లోప్రచురితంకాలేదని,అలాగే అరెస్టు సందర్భంలో ఎవరో ఒక లీడర్ పేరు పేర్కొని తదితరులు అని ఎఫ్ఐఆర్ రాసారని మరి ఇలాంటి సందర్భంలో గ్రామీణ ప్రాంతంలో ఉద్యమాలు చేసిన అసలైన ఉద్యమకారులు ఎలా గుర్తించబడుతారని,కమిటి సభ్యులు దీనిపై ఆలోచించి నిర్ణయానికి రావాలని తీర్మానించారు.త్వరలోనే పార్టీలకు అతీతంగా షాద్ నగర్ నియోజక వర్గంలోని ఉద్యమకారుల లిస్టు తయారు చేసుకుని ఇలాంటి డిమాండ్లతో కెకె కమిటీని కలిసి విన్నవించుకోవడం చేస్తామని పేర్కొన్నారు.నిజమైన ఉద్యమ కారుడు ఎక్కడున్న అతన్ని గుర్తింపజేయడం ప్రతి ఉద్యమ కారుని కర్తవ్యం అని,తెలంగాణ కోసం కొట్లాడిని మనం మన హక్కులను ప్రశ్నించడంలో,మన గుర్తింపు కోసం పోరాడడం తప్పుకాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి.వెంకట్ రాంరెడ్డి,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నందిగామ సురేష్,ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి,గంగిరెడ్డి,మంగులాల్ నాయక్,బాలు నాయక్, షిరాజుద్దీన్,ఆనందీశ్వరరెడ్డి, గాదె సుధాకర్, యం.వెంకటేష్,బద్దుల జంగయ్య, వి.సునిల్ రెడ్డి,దొడ్డి రవిందర్,మహేందర్, వెంకటేశ్వర్లు,తుపాకుల రవికుమార్,పిల్లి జగన్,యాదగిరి, అర్జునప్ప, ఆర్.సుధాకర్ రెడ్డి,అదెట్ల రాజు,గడిపల్లి బీరప్ప, గన్నోజుసుదర్శనాచారి, లాలామోని చంద్రయ్య,మోటే శ్రీనివాస్,సిందం విఠలయ్య,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు




**ఘట్కేసర్,(ప్రజావినికిడి):**సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలు ఆనందకర జీవనం సాగించడం లో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివనీ, వారి సేవలకు గానూ గత పది సంవత్సరాలుగా అందించినట్లుగానే పన్నెండు మంది పారిశుధ్య కార్మికులకు ఈ సంవత్సరం కూడ నూతన వస్త్రాలను అందజేయడం ఆనందంగా ఉందని ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన గ్రామ పెద్దలు,భక్తులు, యువకులు, మహిళలు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాలకూరి నాగరాజు గౌడ్, హేండిగ మధు, దుర్గ,శివ,చందు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి దేవస్థానంలో నృత్య పుష్పాంజలి తో ఉత్తమ ప్రదర్శన చేసిన స్మరణ డాన్స్ అకాడమీ విద్యార్థులు



**ఘట్కేసర్,(ప్రజావినికిడి):**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్మరణ డాన్స్ అకాడమీ విద్యార్థులు నృత్య పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. స్వర్ణగిరి దేవాలయ ప్రాంగణం లోని శ్రీవారి కళావేదిక లో స్మరణ డాన్స్ అకాడమీ నిర్వాహకులు గురు ప్రియాంక కృష్ణచైతన్య నేతృత్వం లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించేలా స్మరణ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. అనంతరం సంస్థ నిర్వాహకులు నాగేంద్ర యాదవ్ చేతుల మీదుగా నాట్య గురువు ప్రియాంక,వారి శిష్య బృందాన్ని ఘనంగా సన్మానించి స్వర్ణ మంజరి అవార్డును అందజేశారు

## షాద్ నగర్ లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశం



**షాద్‌నగర్, (ప్రజావినికిడి):**మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్‌లో బిజెపి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ నాయకుడు దేపల్లి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించగా,బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్,బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజభూపాల్ గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు వంటి రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఉండాలని, రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొంటూ, నవంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బీజేపీ మహాపాద యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6వ తేదీలోగా ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వెంకటేష్ గుప్తా,మనోహర్ రెడ్డి,భూపాల్ చారి,ఇ.శ్రీనివాస్, వి.నరసింహ,మోహన్ సింగ్,జిల్లా ఎన్నికల సహా కన్వీనర్ ప్యాట అశోక్ ఎన్నికల సహా కన్వీనర్ లు వంశీకృష్ణ,చట్ల వెంకటేష్,ఉమా మహేశ్వరి,శ్యామ్ సుందర్,బోయ అశోక్,రాజ్ నాయక్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కమిటీ సభ్యులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి క్షేత్రస్థాయిలో సీఎండీ ఆకస్మిక తనిఖీలు



**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేశ్ వి.పాటిల్, ఐఏఎస్ అలాగే డైరెక్టర్ శివాజీ ఆదివారం షాద్‌నగర్ తో పాటు నియోజకవర్గంలోని ఫారుక్ నగర్ మండలం రాయికల్,రామేశ్వరం గ్రామాలలో ఆకస్మికంగా క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ విద్యుత్ సరఫరా (ఏజీయల్) వ్యవస్థలో విద్యుత్ కరెంట్,వోల్టేజీ స్థాయులను స్వయంగా పరిశీలిస్తూ,సరఫరా పరిస్థితులనుసమీక్షించారు. రైతులకు నాణ్యమైన,స్థిరమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డిఇ,రూరల్,అర్బన్ ఏఈలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు - ములుగులో 751 మాత్రమే



**హైదరాబాద్:**తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్?'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు.రాష్ట్రంలో 'సర్?' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ పార్టీలు ఆరోపించాయి.ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులుఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్?లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

## అధిష్ఠానం పిలుపు ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు



**హైదరాబాద్, అక్టోబర్ 25:** తెలంగాణలోని బీజేపీ కీలక నేతలకు పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్‌లు హుటాహుటిన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో వారు వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలుస్తుంది.రాష్ట్రంలో చేపట్టనున్న కార్యక్రమాలు.. లోక్ తంత్ర్ బచావో ... అరాచక్ హటావో కార్యక్రమం, పార్టీ సంస్థాగత మార్పులు, రాష్ట్ర రాజకీయ పరిణామాలతోపాటు స్థానికంగా పార్టీ మరింత బలోపేతం కావడం కోసం అనుసరించాల్సిన వ్యూహంపై తెలంగాణ నేతలకు వారు దిశ నిర్దేశం చేయనున్నారని సమాచారం.అదీకాక తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం గ్రామ స్థాయిలో పార్టీని పటిష్ఠ పరిచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇక నవంబర్‌లో అమిత్ షా, డిసెంబర్‌లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని సమాచారం. ఇప్పటికే ఉత్తర తెలంగాణలో బీజేపీ బలంగా ఉంది. అలాగే మిగిలిన ప్రాంతంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడం ద్వారా అధికారం అందుకోవడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండో సారి అధికారం అందుకోవాలని ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఇక పదేళ్లు పాలించి.. ప్రస్తుతం ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం తన వంతు ప్రయత్నాలు ప్రారంభించింది. అలాంటి వేళ.. రాష్ట్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది.

## డ్రంకెన్ డ్రైవ్‌లో హల్‌చల్.. కానిస్టేబుల్‌ను కొరికిన ర్యాపిడో డ్రైవర్..



**హైదరాబాద్** :నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో పట్టుబడిన ఓ ర్యాపిడో డ్రైవర్, విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, కొరికి హల్‌చల్ చేశాడు. ఈ ఘటన చంద్రాయ ణగుట్ట సమీపంలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. ట్రాఫిక్ పోలీసులు చంద్రాయణగుట్ట వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అజీజ్ అనే ర్యాపిడో డ్రైవర్‌ను ఆపి పరీక్షించగా, అతడు మద్యం సేవించినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించిన అజీజ్, ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను కొరికాడు.అంతటితో ఆగకుండా రోడ్డుపై గట్టిగా అరుస్తూ హంగామా సృష్టించాడు. దీంతో అప్రమత్తమైన ఇతర పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై దాడి చేసినందుకు అజీజ్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీసుపైనే దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.

## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది

**సిద్దిపేట జిల్లా, అక్టోబరు 25 :**
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యాని ంచారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. (ఆదివారం) సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొని, మాట్లాడారు. భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్ర దాయాలకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా టైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్



దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తు ండటం మనకు గర్వకారణమని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు.
కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

## రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్నరైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**మహబూబ్ నగర్ :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నారని విమర్శింఆచరు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్నర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, నివారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు



అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందని వెల్లడించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవిందు నాయక్, అలీం పాల్గొన్నారు.

## ఎల్‌నినోను కూడా రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్.. దానం నాగేందర్ విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 25:** ఎల్‌నినో లాంటి విపత్తులను బీఆర్ఎస్ రాజకీయాలకు వాడుకుంటోందని ఎమ్మెల్యే దానం నాగేందర్ విమర్శించారు. ఈ మేరకు ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి ప్రస్తావించారు. దానితో పాటు.. ఆయన బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీహార్, బెంగాల్, యూపీ రాష్ట్రాలలో ఓట్లను తొలగించడం ద్వారా బీజేపీ అధికారంలోకి వచ్చిందని దానం ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ పిలుపు మేరకు బీజేపీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లోలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే మెగా ర్యాలీలో పాల్గొనాలని కోరారు.'రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశంలోని ప్రతి ఒక్కరూ 'ఛలో ఢిల్లీ'కి రావాలి. ఎల్‌నినో విపత్తు ప్రభావంతో ప్రపంచం అతలాకుతలం అవుతుంటే..బీఆర్ఎస్ నాయకులు.. జాలీట్రిప్‌లో భాగంగా మేడిగడ్డ పర్యటనకు వెళ్లారు. విపత్తుపై కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. ప్రాజెక్ట్ నిర్మిస్తే అది కూలిపోయింది. హైదరాబాద్ నీటి అవసరాల కోసం ఇప్పటివరకు మేడిగడ్డ నుంచి ఒక్క టీఎంసీ నీరు కూడా రాలేదు. హైదరాబాద్ భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో 2027 జనవరి నాటికి హైదరాబాద్‌కు మరో 5 టీఎంసీల నీరు రాబోతుంది' అని ఎమ్మెల్యే దానం వెల్లడించారు.

## ఎన్నికల్లో ఓటరు నమోదే కీలకం



**వరంగల్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కీలకమని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశానికి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, సాంబారి సమ్మారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ గుడ్‌న్యూస్.

**హైదరాబాద్** :గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు, పర్యాటకులు, వ్యాపార పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారి సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఒక సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులకు ఆర్థిక భార తగ్గించడంతోపాటు సులభతరమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో రూ.600 ధర కలిగిన 'వీక్లీ బస్ పాస్' ను ప్రారంభించింది. ఈ పాస్ కొనుగోలు చేసిన రోజు నుండి వరుసగా 7 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది.ఈ కొత్త వీక్లీ పాస్ ద్వారా ప్రయాణికులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఏసీ బస్సులతో సహా అన్ని రకాల సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే కేవలం 'పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్' సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని సంస్థ స్పష్టం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోజువారీ పాస్ నెలవారీ పాస్ సౌకర్యాలకు అదనంగా, ప్రయాణికులకు మరొక చవకైన, అనుకూల




మైన ప్రయాణ ఎంపికను అందించడానికి టీజీఎస్ ఆర్టీసీ ఈ సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్వల్పకాలిక బస కోసం వచ్చే పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు, వారం రోజులపాటు నిరంతరం క్యూర్ పరిధిలో ప్రయాణించాల్సిన వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.ఈ వీక్లీ పాస్ వల్ల ప్రయాణికులు 7 రోజుల వ్యవధిలో చేసే ప్రతి ప్రయాణానికి వేర్వేరుగా టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఒక్కసారి పాస్ తీసుకుంటే 7 రోజుల పాటు నగరంలో ఏ సిటీ బస్సులోనైనా (పుష్పక్ బస్సు మినహా) నిరభ్యంతరంగా, వేగంగా ప్రయాణించవచ్చు. ఈ వీక్లీ పాసులు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి. అవసరమైన వారు తమ సమీపంలోని బస్ పాస్ కౌంటర్లలో కొనుగోలు చేయవచ్చని యాజమాన్యం వెల్లడించింది.ప్రజా రవాణా వ్యవస్థ వినియోగాన్ని మరింత ప్రోత్సహించడమే కాకుండా, నగర ప్రయాణికులకు అందుబాటు ధరలలో మెరుగైన ప్రయాణ సేవలు అందించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వారం రోజులపాటు ప్రయాణించే వారందరూ ఈ రూ.600 వీక్లీ బస్ పాస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎండీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఏఎస్ఆర్ విమానాశ్రమంలో డీఆర్ఐ తనిఖీలు..
## 4 కిలోల గంజాయి స్వాధీనం



**విజయనగరం జిల్లా, అక్టోబరు 25 :** విజయనగరం జిల్లాలోని ఏఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విశాఖపట్నం డీఆర్ఐ అధికారులు (ఆదివారం) తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సింగపూర్ నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి నుంచి 4 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని పట్టుకున్నారు. కోల్‌కతాకు చెందిన మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ (36)ను అరెస్ట్ చేశారు. బ్యాంకాక్ నుంచి గంజాయి సేకరించి సింగపూర్ మీదుగా తరలించినట్లు అధికారులు గుర్తించారు. స్కూట్ విమానంలో ఏఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నిందితుడు చేరుకున్నాడు. ముందస్తు సమాచారంతో డీఆర్ఐ అధికారులు నిందితుడిని పట్టుకున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అధికారులు విచారిస్తున్నారు. మట్టి లేకుండా నియంత్రిత వాతావరణంలో సాగు చేసే హైడ్రోపోనిక్ గంజాయిని నిందితుడు తరలిస్తున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. ఈ గంజాయికు బ్యాంకాక్ హోల్‌సేల్ మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.30 వేల వరకు ధర ఉన్నట్లు సమాచారం.

## మున్సిపల్ ఎన్నికలపై
# విపక్షాలకు లోకేశ్ చురకలు



**ఉండవల్లి:** ఉండవల్లిలో మంత్రి లోకేశ్‌ను కలిసిన మిజోరం సీఎం లాల్‌దుహోమా పురపాలక ఎన్నికలకు 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయన్న లోకేశ్ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోందని చెప్పడానికి నిదర్శనమని వ్యాఖ్య ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లాల్‌దుహోమాను శాలువాతో సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించుకున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఎన్నికలకు రికార్డు స్థాయిలో 22,800కు పైగా నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రం లోని ప్రతి పార్టీ, ప్రతి వర్గం, నలు మూలల నుంచి అభ్యర్థులు ముందుకు రావడం ప్రజాస్వామ్యం వర్ధిల్లుతో ందన డానికి నిదర్శనమని అన్నారు. ఒక్క ఓటు కూడా పడకముందే అక్రమాలు జరిగా యని ఆరోపించే వారు ఒక విషయం గుర్తుంచుకోవాలని లోకేశ్ హితవు పలికారు. "ఎన్నికల్లో గెలుపు క్షేత్రస్థాం ౹లో ఉంటుంది కానీ, పత్రికా సమావే శాల్లో కాదు. ప్రజలను ఎదుర్కోండి, ప్రజలే ఫలితాలను నిర్ణయిస్తారు" అని ఆయన స్పష్టం చేశారు. అక్టోబర్ 28న పోలింగ్, 30న ఓట్ల లెక్కింపు జరగనున్న విషయం తెలిసిందే.

## సాయికృష్ణను ఆస్పత్రికి ఎందుకు తరలించలేదు
## స్టేషన్‌లో ఏం చేస్తుంటారు – సీబీఐ ప్రశ్నల వర్షం

**అమరావతి:** పోలీస్ స్టేషన్‌లో సాయికృష్ణకు చికిత్స అందించేందుకు ఆర్ఎంపీని ఎందుకు పిలిపించారు? ఎవరి ఆదేశం మేరకు తీసుకొచ్చారు? ఆస్పత్రికి ఎందుకు తరలించలేదు? ఘటన గురించి మీకేం తెలుసు? స్టేషన్‌లో మీరు ఏం చేస్తుంటారు?' అని సీబీఐ అధికారులు కృష్ణలంక ఠాణా సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం రాత్రి వరకు స్టేషన్‌లో ఉండి సిబ్బందిని ప్రశ్నించారు. కస్టడీలో తీవ్రంగా గాయపడిన సాయికృష్ణకు ప్రాథమిక చికిత్స అందించేందుకు కృష్ణలంకకు చెందిన ఆర్ఎంపీ శివకుమార్‌ను బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ దర్మాబాబు స్టేషన్‌కు తీసుకొచ్చారు. సాయికృష్ణకు ఇంజెక్షన్లు ఇచ్చి చికిత్స చేశారు. తాను సీఐ నాగరాజు ఆదేశాల మేరకు ఆర్ఎంపీని తీసుకొచ్చానని దర్మాబాబు చెప్పినట్లు తెలిసింది. లాకప్ గదిలో రక్తపు మరకలు కనిపించకుండా పెయింట్ వేయించినట్లు చెప్పారని సమాచారం. సిబ్బంది తెలుగులో చెప్పే సమాధానాలను ఆంగ్లంలోకి తర్జుమా



చేసేందుకు సీబీఐ అధికారులు అనువాదకుడిని ఏర్పాటు చేసుకున్నారు. మొత్తం 11 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదు : సాయికృష్ణ కేసులో ఆధారాల కోసం సీబీఐ దృష్టి సారించింది. దీనికోసం తమతో పాటు తీసుకొచ్చిన సీఎఫ్ఎస్ఎల్ (సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ) బృందంతో కలిసి నిశితంగా పరిశీలిస్తున్నారు. కృష్ణలంక స్టేషన్‌తో పాటు సాయికృష్ణ మరణించాడని సిట్ తేల్చిన పాత ఎన్‌హెచ్ఏఐ భవనాన్ని శోధించారు. నమూనాలను సేకరించారు, వాటిని హైదరాబాద్‌కు తరలించనున్నారు. నేరస్థులను ఉంచే లాకప్‌లను పరిశీలించారు. స్టేషన్‌లోని సీసీ కెమెరాలు, రెండో అంతస్తు, టెర్రస్‌పైకి వెళ్లి పరిశీలించారు. కేసును పర్యవేక్షిస్తున్న సీబీఐ డీఐజీ శివసుబ్రమణి, దర్యాప్తు అధికారి నరేంద్రదేవ్‌తో కలిసి కృష్ణలంక స్టేషన్, పాత భవనాన్ని పరిశీలించా రు. సీబీఐ బృందం ఒకటి శనివారం మధ్యా హ్నం పోలీసు కమిషనరేట్‌కు వెళ్లి, సీపీ రాజ శేఖరబాబును కలిసింది. కస్టోడియల్ మృతి కేసులో పలు వివరాలు అడిగి తెలుసుకుంది. మొత్తం 11 సెక్షన్ల కింద సీబీఐ కేసు నమోదుచేసింది. నిందితుల ఇళ్లలో తనిఖీలకు అనుమతి : హెడ్ కానిస్టేబుల్ అశోక్ ఆదేశాలతోనే ఈ పని చేసినట్లు సిట్ ఇప్పటికే తేల్చింది. సీఐ నాగరాజుకు అత్యంత సన్నిహితుడిగా సురేష్ ముద్రపడ్డాడు. వారి ఇళ్లలో తనిఖీల్లో కీలక ఆధారాలు లభించే అవకాశం ఉందని సీబీఐ భావిస్తోంది.

## ఇప్పుడు స్థానిక ఎన్నికల పేరుమీద
## జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు చేశా రు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్ని కల పేరుతో జరుగుతున్నది ఎన్నికలు కాదని, కేవలం గ్యాంగ్ వార్ మాత్రమే నని ఆయన ధ్వజమెత్తారు. రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే. బీహార్‌ను మించి పోయి, రెండు కుటుంబాలకు చెందిన ఒక హిందూ కుల గ్యాంగ్, మరో మైనారిటీ మతానికి చెందిన గ్యాంగ్‌లు మన రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కుటుంబ గ్యాంగులకు అధికారం దక్కకుండా చేస్తే తప్ప ఏపీలో ప్రజలకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అభివృద్ధి కేవలం మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వలనే సాధ్యమవుతుందని, అదే ఏపీకి శరణ్యమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు.. ఈ ముగ్గురు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, స్థానిక ఎన్నికల్లో పోటీపడి నామినేషన్లు చించేస్తున్నారు" అని విమర్శించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకం కంటే పదింతలు ఎక్కువ అరాచకం ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## రానున్న ఐదు రోజులు అప్రమత్తంగా ఉండండి..
## అధికారులకు ఏపీ హోంమంత్రి ఆదేశం..!




**అమరావతి:** ఏపీలో అర్నబ్ తుపాను బీభత్సం సృష్టించే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఏపీ హోంమంత్రి అనిత సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా, మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల–విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని, ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని మంత్రి చెప్పారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని హోంమంత్రి ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దని అన్నారు. భారీ అలలు ఎగసిపడే ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 24 ఏళ్లకే ఛైర్‌పర్సన్ పీఠం – అతిపిన్న
## వయస్కురాలిగా డాక్టర్ దొంతం గాయత్రి రికార్డు

**అన్నమయ్య జిల్లా:** వైద్యురాలిగా ప్రజలకు సేవలందించాల్సిన ఆమె. అనూహ్యంగా ప్రజాప్రతినిధిగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. చిన్న వయ సులోనే రాజకీయాల్లో కీలక పదవిని అందుకున్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పురపాలక సంఘం ఛైర్‌పర్సన్‌గా 24 ఏళ్ల డాక్టర్ దొంతం గాయత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోనే అతి పిన్న వయస్కురాలైన ఛైర్‌పర్సన్‌గా ఆమె చరిత్ర సృష్టించనుంది. రాజకీయ వారసత్వంతో : గాయత్రి తండ్రి దొంతం శివప్రసాద్ చాలాకాలంగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన టీడీపీ రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఉన్నారు. తండ్రి రాజకీయ వారసత్వంతో గాయత్రి కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగారు. రాజంపేట ఛైర్‌పర్సన్ పదవికి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఎన్నికలో ఛైర్‌పర్సన్ అభ్యర్థులుగా ముగ్గురు నామినేషన్లు వేశారు. అయితే వైఎస్సార్సీపీ తరఫున దాఖలైన నామినేషన్లు సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. దీంతో గాయత్రి ఎన్నిక ఏకగ్రీవమైంది. వైద్య విద్య నుంచి ప్రజాసేవ వైపు : గాయత్రి ఈ ఏడాదే బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (బీడీఎస్) పూర్తి చేశారు. వైద్య విద్యను పూర్తిచేసిన వెంటనే ప్రజాజీవితంలోకి అడుగుపెట్టడం విశేషం. సాధారణంగా ఈ వయసులో యువత ఉద్యోగం, వృత్తి జీవితంపై దృష్టి సారిస్తుంటారు. అందుకు భిన్నంగా గాయత్రి పట్టణ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను స్వీకరించనున్నారు. వైద్య విద్యతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుంటూ, రాజకీయాల్లోనూ



తనదైన ముద్ర వేయాలని భావిస్తున్నారు." నాయకులు, ప్రజలందరీ సహాయంతో ఏకగ్రీవంగా ఎన్నిక య్యా. చిన్నప్పటి నుంచి నేను రాజకీయ వాతా వరణంలో పెరిగా. పట్టణంలో పరిశుభ్రతపై దృష్టి సారించడమే నా ధ్యేయం. రాజంపేట మున్సి పాలిటీ, డ్రైనేజీ వ్యవస్థ, శానిటైజేషన్ వీటిన్నింటిపై దృష్టి సారిస్తా. కూటమి నాయకుల స్ఫూర్తితో పట్టణాన్ని అభివృద్ధి చేస్తా" – దొంతం గాయత్రి, ఛైర్ పర్సన్ అభ్యర్థిఅభివృద్ధే లక్ష్యంగా : కూటమి నాయకుల సహకారంతో రాజంపేటను అభివృద్ధి పథంలో నడిపిస్తానని గాయత్రి చెబుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యమిస్తానని అన్నారు. మరోవైపు చదువును కొనసాగిస్తూనే ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. చిన్న వయసులోనే కీలక పదవి దక్కించుకున్న గాయత్రి, పట్టణాభివృద్ధిలో ఎలాంటి మార్పులు తీసుకొస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# అభ్యర్థుల ఆశలపై నిబంధనల నీళ్లు –
# గ్రామాల్లో ఓటు హక్కు లేక సీటుకు ఎసరు

**అమరావతి:** పరిషత్తు పోరులో ఊహించని పరిణామాలు చోటు చేసుకు న్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఓటు హక్కు లేకపోవడం వయో పరిమితి నిబంధనలు ఇతర కారణాలతో పలువురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. తిరస్కరణకు గురైన వారిలో కీలక నేతల వారసులు, ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉండ టం చర్చనీయాంశంగా మారింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న పలువురి ఆశలపై నిబంధనలు నీళ్లు చల్లా యి. మరికొన్ని చోట్ల నామినేషన్ల తిరస్కరణతో రాజకీయ సమీక రణాలు మారిపోయాయి. ఎక్కడెక్కడ ఎవరెవరి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. పరిషత్తు పోరులో చోటు చేసుకున్న కీలక పరిణామాలేంటో ఈ కథనంలో తెలుసుకుం దాం. జడ్పీటీసీ స్థానానికి పోటీ చేసే అభ్యర్థికి 2026 జనవరి 1 నాటికి గ్రామీణ ప్రాంతంలో ఓటు హక్కు ఉండాలి. ఇలా ఓటు లేని 9 మంది నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. తిరస్కం ణకు గురైన వాటిలో జనసేనవి 6, టీడీపీవి 2, వైఎస్సార్సీపీవి 2 ఉన్నాయి. పోటీకి 21 ఏళ్లు నిండకపోవడం, రేషన్ డీలర్‌గా ఉన్న కారణంతో వైఎస్సార్సీపీకి చెందిన మరో ఇద్దరు జడ్పీటీసీ అభ్యర్థుల



నామినేషన్‌లను అధికారులు తిరస్కరించారు. బొత్స సోదరుడి కుమారుడి నామినేషన్ తిరస్కరణ : నామినేషన్లు తిరస్క రణకు గురైన వారిలో బొత్స సత్యనారాయణ సోదరుడి కుమా రుడు చైతన్యబాబు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ కుమారుడు కేఈ రుద్రఫణి కూడా ఉన్నారు. కొన్ని చోట్ల పార్టీ ప్రధాన అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైనా అదే పార్టీకి చెందిన మరికొందరు బరిలో ఉండటంతో పార్టీలు ఊపిరి పీల్చుకు న్నాయి. రాజధాని విలీన గ్రామాల్లో ఓటుహక్కు ఉన్న కూటమి పార్టీలకు చెందిన టీడీపీ, జనసేన అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. గ్రామీణ గుంటూరు జడ్పీటీసీ స్థానానికి జనసేన తరఫున నామినేషన్ వేసిన దేగల లక్ష్మీనారా యణ, గుండబొమ్మ యుగంధర్, పొన్నూరులో సుధ సునీత, పెదనందిపాడు జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి రావెల నాగసౌజన్య నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. దేగల లక్ష్మీనారాయణకు గ్రామీణ గుంటూరు మండలం చినపలకలూరు, యుగంధర్, సుధ సునీతలకు జొన్నలగడ్డ, రావెల నాగసౌజన్యకు పేరేచర్ల గ్రామంలో ఓట్లు ఉన్నాయి. జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు గ్రామీణ ప్రాంతంలో ఓటు ఉండాలి. సీఆర్డీఏ ప్రతిపాదిత విలీన గ్రామాలను స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మినహాయించడంతో ఈ నలుగురి అభ్యర్థిత్వాలను అధికారులు తిరస్కరించారు. రకరకాల కారణాలతో తిరస్కరణ : విశాఖ జిల్లాలోని 4 జడ్పీటీసీ స్థానాలకు దాఖలైన నామినేషన్లలో ఒకటి తిరస్కరణకు గురైంది. భీమిలి జడ్పీటీసీ స్థానానికి జనసేన నుంచి నక్కా జ్యోతి వేసిన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. పదవికి సైతం ఆమె రాజీనామా చేశారు. కూటమి సీట్ల సర్దుబాటులో భాగంగా సీతానగరం మండలం జనసేనకు కేటాయించగా ఇక్కడ ఆ పార్టీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సతీమణి వెంకటలక్ష్మి నామినేషన్ వేశారు. కొవ్వూరు స్థానం టీడీపీకు కేటాయించారు.

## అమలాపురంలో ఉద్రిక్తత.. చలాన్ల వివాదంతో
## టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట



**కోనసీమ, అక్టోబర్ 19:** అమలాపురం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్క్రుటినీ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. చలాన్ల పెండింగ్ పేరుతో మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నేతలపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ?15వ వార్డు నామినేషన్ల పరిశీలనలో టీడీపీ–వైసీపీ నాయకుల మధ్య తీవ్ర గందరగోళం నెలకొంది. ?బైక్ చలాన్ రూ.1000 పెండింగ్ ఉందంటూ టీడీపీ అభ్యర్థి నామినేషన్‌ను రద్దు చేయాలని వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ?మున్సిపాలిటీకి రూ. 61 వేలు బకాయి ఉన్న వైసీపీ అభ్యర్థి చంద్రశేఖర్ నామినేషన్ రిజెక్ట్ చేయాలని టీడీపీ నేతలు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ గందరగోళం నెలకొంది. అయితే మున్సిపాలిటీకి తప్ప బయటి చలాన్లతో సంబంధం లేదని మున్సిపల్ సిబ్బంది తేల్చిచెప్పారు. అయినప్పటికీ నామినేషన్ కేంద్రంలో ఒకరిపై ఒకరు కేకలు, అరుపులతో ఇరుపార్టీ నేతలు రెచ్చిపోయారు. ?టీడీపీ నాయకులపై వైసీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో మున్సిపల్ ఆఫీసులో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపుచేసేందుకు యత్నించారు.

# కోజాగిరి పౌర్ణమి రోజు ఈ వ్రతం చేస్తే లక్ష్మీదేవి మీ ఇంటికే వస్తుంది తెలుసా!





పున్నమి అంటే చంద్రుడు పరిపూర్ణ కళలతో ప్రకాశించే పవిత్రమైన రోజు. హిందూ సంప్రదాయంలో ప్రతి నెలా వచ్చే పౌర్ణమికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా కొన్ని పౌర్ణమిలకు అత్యున్నత ఆధ్యాత్మిక విశిష్టత ఉంటుంది. విశేషించి శరదృతువులో చంద్రుడు భూమికి సమీపంగా ఉన్నందున శరత్కాలంలో వచ్చే పున్నమి రోజు చంద్రుని వెన్నెల మరింత ప్రకాశవంతంగా, చల్లగా ఉంటుంది. ఈ ఋతువులో వచ్చే ఆశ్వయుజ పున్నమి రోజు సాక్షాత్తు లక్ష్మీదేవి ఆకాశంలో విహరిస్తుందంట! ఈ సంబంధించి రిన్ని విశేషాలు తెలుసుకుందాం.

**కవులు ఇష్టపడే పున్నమి**
శరత్కాల పున్నమి గురించి కవులు ఎంతో రమ్యంగా వర్ణిస్తారు. ముఖ్యంగా ఆశ్వయుజ శుద్ధ పున్నమి రోజు చంద్రుడు ఎంతో ప్రకాశవంతంగా, చల్లని వెన్నెల కురిపిస్తూ ఉంటాడు. అందుకే ఈ పున్నమి రోజు శ్రీ మహాలక్ష్మి దేవి ఆకాశంలో విహరిస్తుందంట! కోజాగిరి పౌర్ణమిగా వ్యవహరించే ఈ పున్నమి ఎప్పుడు? ఆ రోజు విశిష్టత ఏమిటో చూద్దాం.

**కోజాగిరి పౌర్ణమి ఎప్పుడు?**
తెలుగు పంచాంగం ప్రకారం ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమిని కోజాగిరి పౌర్ణమి అంటారు. దీనినే శరత్ పూర్ణిమ, కాముడి పున్నమి, కౌముది పున్నమి అని కూడా అంటారు. ఈ ఏడాది అక్టోబర్ 25, ఆదివారం ఆశ్వయుజ శుద్ధ పున్నమి సందర్భంగా ఈ రోజునే ఈ కోజాగిరి పున్నమి వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఈ వ్రతాన్ని కౌముది లక్ష్మి వ్రతమని కూడా అంటారు. ఈ సందర్భంగా కోజాగిరి పున్నమి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఈ వ్రతం విశిష్టత ఏమిటి? అనే విషయాలు తెలుసుకుందాం.

**కోజాగిరి పౌర్ణమి విశిష్టత**
ఆశ్వయుజ శుద్ధ పున్నమి రోజు జరుపుకునే కోజాగిరి పౌర్ణమి రోజు రాత్రి చంద్రుడు తన 16 కళలతో పరిపూర్ణంగా, భూమికి అతి దగ్గరగా కనిపిస్తాడని నమ్మకం. ఇదే రోజున క్షీరసాగర మథనం జరిగిందని, ఈ సందర్భంగా లక్ష్మీదేవి పాలసముద్రం నుంచి ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ రోజు లక్ష్మీదేవిని విశేషంగా పూజిస్తారు. ఈ రాత్రి లక్ష్మీదేవిని పూజిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**కోజాగిరి పౌర్ణమి అంటే?**
కోజాగిరి పౌర్ణమి రోజు కోజాగ్రత వ్రతం ఆచరించడం ఆనవాయితీ. ఈ రోజు రాత్రి సమయంలో "కో జా జాగ్రత్" అంటే ఎవరు జాగరూకతతో మెలకువగా ఉన్నారో చూడటానికి లక్ష్మీదేవి ఆకాశంలో గవ్వల శబ్దం చేస్తూ ప్రత్యక్షంగా సంచరిస్తుందని, అలా మెలకువగా ఉండేవారి గృహంలోకి శ్రీ మహాలక్ష్మి ప్రవేశించి శాశ్వతంగా ఉండిపోతుందని అంటారు. అందుకే ఈ రాత్రి ఎవరైతే లక్ష్మీదేవిని భక్తితో పూజించి, జాగరణ చేసి లక్ష్మీదేవిని స్తుతిస్తూ పూజలు చేస్తారో వారికి సిద్ధిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

**కౌముది లక్ష్మి వ్రతం ఎలా ఆచరించాలి?**
కోజాగరి పూర్ణిమ రోజు రాత్రి సమయంలో మీ పూజా మందిరంలో కుడి చేతితో బంగారు నాణేలు వర్షిస్తున్నటువంటి లక్ష్మీదేవి పటాన్ని లేదా ఏనుగులు తొండంతో నీళ్లు తీసుకొని లక్ష్మీదేవిని అభిషేకిస్తున్న చిత్రపటాన్ని ప్రతిష్టించుకోవాలి. లక్ష్మీదేవిని గంధం, కుంకుమలతో పారిజాత పూలతో అలంకరించాలి. ఆవునెయ్యితో దీపారాధన చేయాలి.

**వెన్నెల్లో పాయసం**
అనంతరం ఆవు పాలతో చేసిన పాయసాన్ని అమ్మవారికి నివేదించాలి. నివేదించిన తరువాత ఈ పాయసాన్ని ఆరుబయట పున్నమి వెన్నెల్లో ఉంచాలి. ఆకాశంలో సంచరించే శ్రీ మహాలక్ష్మి తన సోదరుడైన పున్నమి చంద్రునితో కలిసి ఈ పాయసాన్ని స్వీకరిస్తుందని విశ్వాసం. అనంతరం ఈ పాయసాన్ని కుటుంబ సభ్యులందరూ ప్రసాదంగా స్వీకరించాలి. భక్తిశ్రద్ధలతో కౌముది పున్నమి వ్రతాన్ని ఆచరిస్తే రాత్రిపూట గవ్వల శబ్దం చేస్తూ, భూలోక సంచారానికి వచ్చే లక్ష్మీదేవి అనుగ్రహానికి సులువుగా పాత్రులై ధన, కనక, వస్తు, వాహన ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. మనం కూడా ఈ కౌముది పున్నమి వ్రతాన్ని ఆచరించి శ్రీ మహాలక్ష్మి అనుగ్రహంతో సిరిసంపదలు పొందుదాం. ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించా

# మీ భార్య లేదా భర్త ప్రవర్తనలో "మార్పులు" వచ్చాయా? - రిలేషన్‌లో మూడో వ్యక్తి ఉన్నట్లేనట!



ఎప్పుడు, ఎక్కడ, ఎవరి మీద పుడుతుందో చెప్పలేని భావం 'ప్రేమ'. ఈ లవ్? భార్యాభర్తల మధ్య ఉంటే వాళ్ల బంధం కలకాలం నిలిచి ఉంటుంది. కానీ ప్రేమ పేరుతో మూడో వ్యక్తిపై కలిగే వ్యామోహం చాలా జంటల మధ్య చిచ్చు పెడుతుంది. దీని కారణంగానే విడాకులు ఇచ్చుకోవడం, ఒకరిని ఒకరు చంపుకోవడం వంటివి ప్రస్తుత సమాజంలో ఎక్కువయ్యాయి. అయితే ప్రతి చిన్న విషయానికీ భాగస్వామిపై అనుమానం పెంచుకోకుండా.. వారు చేసే కొన్ని పనులు, ప్రవర్తన ఆధారంగా వారి జీవితంలో మూడో వ్యక్తి ఉన్నారో? లేదో? గుర్తించవచ్చంటున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.ప్రతిదీ రహస్యమేనా?: భార్యాభర్తల మధ్య ఎలాంటి రహస్యాలూ ఉండకూడదంటుంటారు. ఎందుకంటే ప్రతి విషయం గురించి ఇద్దరికీ తెలిస్తేనే అనుమానాలకు తావు లేకుండా అన్యోన్యంగా ముందుకు సాగుతారు. అయితే ఉన్నట్లుండి తమ పార్ట్?నర్? ప్రవర్తనలో మార్పులు ఏమైనా వచ్చినా, ప్రతీ విషయంలో రహస్యంగా ప్రవర్తించినా అనుమానించడంలో తప్పు లేదని చెబుతున్నారు నిపుణులు.ఆ చిరాకు మీపై రుద్దితే..!: దాంపత్య బంధంలో చిరాకు, పరాకులు సహజం. ఈ క్రమంలోనే కొన్నిసార్లు ఒకరిపై ఒకరు చిరాకు పడటం, కాసేపయ్యాక కలిసిపోవడం.. ఇది సహజంగా జరిగే ప్రాసెస్?. అయితే అలా కాకుండా భార్య/భర్త కనిపిస్తే చిరాకు పడడం, లవర్? కనిపించకపోయినా, మాట్లాడకపోయినా.. ఆ చిరాకునూ మీపై రుద్దడం, ఇలా ఎటుతిరిగీ మిమ్మల్ని ఓ దోషిగా చిత్రీకరించాలన్న ఉద్దేశంతో మీపై లేనిపోని నిందలు వేయడం, బాధపెట్టడం చేసినట్లయితే.. అలర్ట్? కావాలంటున్నారు. ఎందుకంటే మీ భాగస్వామి మిమ్మల్ని వదిలించుకోవాలని చూస్తున్నారనడానికి ఇవి సంకేతమంటున్నారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు.. మీ పార్ట్‌నర్? విషయంలో ఏమైనా అనుమానంగా అనిపిస్తే దాన్ని నివృత్తి చేసుకొని అడుగు ముందుకేయడం మంచిదంటున్నారు.పదే పదే తన ప్రస్తావనే!: భార్యాభర్తలంటే.. ఒకరిలో ఒకరికి నచ్చిన అంశాలు, పిల్లల భవిష్యత్తు, ఆఫీసు విషయాలు, రొమాంటిక్? మాటలు మాట్లాడుకోవాలి. అలాకాకుండా సమయం సందర్భం లేకుండా, ప్రస్తావన వచ్చినా, రాకపోయినా పార్ట్‌నర్? మరో వ్యక్తి గురించి పదే పదే మాట్లాడుతున్నా, వారిలోని మంచి విషయాలు చెబుతూ ఎమోషన్? అయినా, ఆ వ్యక్తి పట్ల ప్రత్యేకమైన ఆసక్తి ఉందేమోనని అనుమానించడంలో తప్పు లేదంటున్నారు.మిమ్మల్ని దూరం పెడుతూ: అప్పటిదాకా ప్రతి విషయంలో మీకు, మీ నిర్ణయాలకు విలువ ఇచ్చినవారు.. సడెన్?గా దూరం పెట్టినప్పుడు అనుమానం రావడం కామన్?. ముఖ్యంగా ఫైనాన్స్? విషయాల్లో గోప్యత పాటించడం, కీలక విషయాల్లో సైతం నిర్ణయం అడగకపోవడం, కలిసి సమయం గడుపుదామని ఆసక్తి చూపినా ఇంట్రస్ట్? చూపించకపోవడం, ఏకాంతంగా ఉండాల్సిన సమయంలోనూ దూరం పెట్టడం వంటి సందర్భాలు మీకంటే మరో వ్యక్తికి ప్రాధాన్యమిస్తున్నారనడానికి సంకేతంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు.నిజమా? కాదా?: పైన చెప్పిన సంకేతాల ద్వారా పార్ట్‌నర్? వేరే రిలేషన్‌షిప్‌లో ఉన్నారేమోనని అనుమానం రావడం సహజమే. అయితే వెంటనే ఈ విషయాల గురించి ఆందోళన చెందకుండా.. ముందుగా మీకు వచ్చిన అనుమానం నిజమా? కాదా? అనేది తేల్చుకోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఏ విషయాలు తెలుసుకోకుండా నేరుగా భాగస్వామితో గొడవకు దిగితే, అవతలి వ్యక్తిది తప్పు లేకపోతే.. మీదే పొరపాటు అవుతుందని, పైగా దీనివల్ల ఇద్దరి మధ్య దూరం మరింత పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో భాగస్వామిపై అనుమానంగా ఉన్నప్పటికీ.. మనసును కుదుటపర్చుకొని ఇద్దరూ కలిసి మాట్లాడుకునే ప్రయత్నం చేయాలంటున్నారు. ఈ క్రమంలో మిమ్మల్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో, మూడో వ్యక్తి గురించి పదే పదే ఎందుకు ప్రస్తావన వస్తోందో సున్నితంగా అడగాలంటున్నారు. ఇలా అవతలి వారి మనసులో ఉన్న విషయం బయటపడితే సరే సరి.. లేదంటే ఇద్దరూ కలిసి నిపుణుల కౌన్సెలింగ్‌కి వెడితే ఫలితం ఉండే

# ప్రెగ్నెన్సీలో "ప్రయాణాలు" చేయడం మంచిదేనా? - నిపుణుల సమాధానమిదే!



మాతృత్వం ఓ వరం. అందుకే ప్రతి మహిళ అమ్మ అని పిలిపించుకోవాలని ఆరాటపడుతుంది. ఇక ప్రెగ్నెంట్? అయ్యారని తెలియగానే చాలా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. ఈ క్రమంలోనే తమ పనులు తాము చేసుకోవడానికి కూడా వెనకాడుతుంటారు. ఇక కొద్దిమంది అయితే ఎమర్జెన్సీ పరిస్థితుల్లో తప్ప డెలివరీ అయ్యే దాకా ప్రయాణాలు కూడా మానుకుంటారు. ఎందుకంటే తెలిసి తెలియక చేసే పనుల వల్ల కడుపులోని బిడ్డకు ఏదైనా అసౌకర్యం కలుగుతుందేమో అని భయపడుతుంటారు. ఈ క్రమంలోనే అసలు గర్భంతో ఉన్న ప్రయాణాలు చేయవచ్చా? చేస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.ప్రయాణాలు చేయవచ్చా?: గర్భం దాల్చడం అనేది ఆరోగ్య సమస్య కాదని, ఆ సమయంలో శరీరం, ఆరోగ్యం సహకరిస్తే ఎవరికి వారు అన్ని పనులూ చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. పైగా ఇలా చేయడం వల్ల మరింత చురుగ్గా ఉండగలుగుతారని వివరిస్తున్నారు. పనులే కాకుండా.. గర్భంతో ఉన్నప్పుడు జర్నీలు కూడా చేయొచ్చని, అయితే అందుకు ముందుగా డాక్టర్ సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక దీంతో పాటు జర్నీ చేయాలనుకునే గర్భిణులు కొన్ని జాగ్రత్తలు కూడా పాటించడం అన్ని విధాలా శ్రేయస్కంమంటున్నారు. ఇదే విషయాన్ని "సెంటర్స్? ఫర్? డిసీజ్? కంట్రోల్? అండ్? ప్రివెన్షన్" కూడా చెబుతోంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలివే:**
గర్భం ధరించిన మహిళల్లో వికారం, వాంతులు వంటివి కామన్?. కొద్దిమంది ఈ లక్షణాలు మొదటి మూడు నెలలు ఉంటే, మరికొద్దిమందికి కొన్ని నెలల పాటు కొనసాగుతాయి. అయితే ప్రయాణాల్లో ఇలాంటి సమస్యలు లేకుండా ఉండాలంటే సులభంగా జీర్ణమయ్యే పోషక ఆహారాన్ని తక్కువ మొత్తంలో తీసుకోవాల్సి ఉంటుందని వివరిస్తున్నారు. ఇక జర్నీ సమయంలోనూ లైట్? ఫుడ్? తీసుకోవడమే మంచిదని సూచిస్తున్నారు.
ప్రయాణాల సమయంలో ప్రెగ్నెన్సీ రిపోర్టులు, డాక్టర్ ప్రిస్క్రిప్షన్స్, మందులు వంటివన్నీ ఎప్పుడూ వెంటే ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు. తద్వారా ఏదైనా ఎమర్జెన్సీ పరిస్థితి వస్తే వెంటనే అక్కడికి దగ్గర్లోని ఆస్పత్రిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవచ్చని వివరిస్తున్నారు.జర్నీ చేసేటప్పుడు వాటర్? బాటిల్?ను తమ వెంటే తీసుకోవాలని వివరిస్తున్నారు. వీలు కుదిరినప్పుడు మధ్యమధ్యలో కొబ్బరి నీళ్లు తాగడం కూడా మంచిదంటున్నారు. దీని వల్ల శరీరంలో వాటర్? లెవల్స్? పడిపోకుండా ఉంటాయని, శరీరానికి తక్షణ శక్తి కూడా వస్తుందంటున్నారు.ప్రయాణాల్లో బిగుతైన వస్త్రాలు కాకుండా లూజుగా , కంఫర్ట్?గా ఉండే దుస్తులు వేసుకో వడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. తద్వారా కూర్చున్నా ఇబ్బందిగా అనిపించదని వివరిస్తున్నారు. అలాగే చెప్పుల విషయంలోనూ ఫ్లాట్స్‌ని ఎంచుకుంటే కంఫర్టబుల్‌గా నడవడానికి వీలవుతుందని సలహా ఇస్తున్నారు.జర్నీ సమయంలో మధ్యమధ్యలో టాయిలెట్స్‌కి వెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయా వాష్‌రూమ్స్ డోర్స్, నాబ్స్‌ని తాకినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడానికి వీలుగా మీ వెంటే ఓ మినీ హ్యాండ్‌వాష్ బాటిల్‌ను ఉంచు కోవడం మంచిదంటున్నారు. అలాగే మధ మధ్యలో చేతులు శానిటైజ్ చేసుకోవడమూ ముఖ్యమే అని వివరిస్తున్నారు. ఇక కారులో ప్రయాణాలు చేసే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మధ్యమధ్యలో ప్రశాంతమైన వాతావరణం ఉన్న ప్రదేశంలో వాహనాన్ని ఆపి కాసేపు రిలాక్స్? అవ్వడం, 5 నిమిషాలు తిరగడం వల్ల ప్రయాణ అలసటను దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు.
ఈ సమస్యలుంటే ప్రయాణాలు వద్దట!: కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్న గర్భిణులు మాత్రం జర్నీలు చేయకపోవడమే మంచిదని చెబుతున్నారు.సలహా ఇస్తున్నారు.జర్నీ సమయంలో మధ్యమధ్యలో టాయిలెట్స్‌కి వెళ్లే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిసున్నారు. ఈ క్రమంలోనే ఆయా వాష్‌రూమ్స్ డోర్స్, నాబ్స్‌ని తాకినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడానికి వీలుగా మీ వెంటే ఓ మినీ హ్యాండ్‌వాష్ బాటిల్‌ను ఉంచుకోవడం మంచిదంటున్నారు. అలాగే మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ చేసుకోవడమూ ముఖ్యమే అని వివరిస్తున్నారు. ఈ క్రమంలో గతంలో గర్భస్రావం లేదా ప్రి-మెచ్యూర్‌మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ మధ్యమధ్యలో చేతులు శానిటైజ్ డెలివరీ అయిన వారు, గర్భాశయంలో ఏదైనా సమస్యలున్న వారు, గర్భం దాల్చిన తొలి నెలల్లో రక్తస్రావం లేదా ఇతర సమస్యలెదురైన వారు, లేటు వయసులో గర్భం ధరించడం, కవలలు లేదా ట్రిప్లెట్స్‌ను మోస్తున్న వారు ప్రయాణాలు చేయకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు.

# మహా చండీదేవిగా కనకదుర్గమ్మ- అమ్మవారి ఈ ఉగ్రరూపం వెనుక ఉన్న విశేషాలివే!



ఆశ్వయుజ మాసం రాగానే ఇంద్రకీలాద్రి భక్తజనసందోహంతో నిండి పోతుంది. దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు అమ్మవారి దర్శనం కోసం భక్తులు దేశవిదేశాల నుంచి తరలి వస్తారు. అమ్మవారిని రోజుకో రూపంలో దర్శించి భక్తులు పులకించి పోతారు. ఈ నేపథ్యంలో దసరా నవరాత్రులలో నాలుగో రోజు అవతార విశేషమైన చండీదేవి అలంకార విశిష్టత గురించి తెలుసుకుందాం.

**చండీదేవిగా కనకదుర్గమ్మ!**
శరన్నవరాత్రి మహోత్సవాల్లో నాలుగో రోజు శ్రీ కనకదుర్గమ్మ శ్రీ మహా చండీదేవిగా దర్శనమిస్తారు. పూర్వం అసుర శక్తి విజృంభించిన సమయంలో అసుర సంహారం కోసం, దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి అనే త్రిశక్తి స్వరూపంగా శ్రీ మహా చండీ అమ్మవారు ఆవిర్భవించారు. అనంతరం శ్రీ మహా చండీ దేవి రాక్షసులను దునుమాడి అసుర శక్తి నుంచి దేవతలను రక్షించి అభయమిచ్చారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం జగన్మాత ధరించి ఈ మహా చండీ దేవి అవతార విశిష్టతను తెలుసుకుందాం.

**త్రిశక్తి స్వరూపిణి**
శ్రీ మహా చండీ దేవి అవతారం మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అనే ముగ్గురు అమ్మవార్ల శక్తుల కలయికగా ఆవిర్భవించింది. అందుకే శ్రీ మహా చండీ దేవి స్వరూపానికి త్రిశక్తి స్వరూపిణి అని పేరుంది.

**సర్వ దేవతా స్వరూపం**
శ్రీ మహా చండీదేవిలో అనేక దేవతలు కొలువై ఉన్నారని దేవి భాగవతంలో వివరించి ఉంది. శ్రీ మహా చండీదేవిని ప్రార్థిస్తే సర్వ దేవతలను ప్రార్థించినట్లే అని శాస్త్ర వచనం.

**దుష్ట శిక్షణ- శిష్ట రక్షణ**
రాక్షసులను దునుమాడి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేసే బాధ్యతను వహించింది. అందుకే ఈ తల్లిని సకల రాక్షస సంహారిణిగా, దుర్గాదేవి అత్యంత శక్తివంతమైన ఉగ్ర రూపంగా భావిస్తారు.

**నీలాచల పర్వతంపై వెలసిన మహా చండీ దేవి**
రాక్షస సంహారం అనంతరం శ్రీ మహా చండీ దేవి హిమాలయ సానువుల్లో నీలాచల పర్వతంపై వెలసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్?లోని హరిద్వార్?లో నీలాచల పర్వతంపై వెలసి ఉన్న చండీదేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో శారదీయ నవరాత్రుల్లో వచ్చే అష్టమి, నవమి రోజుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.పూజా ఫలందేవి నవరాత్రులలో అమ్మవారిని చండీ దేవి అలంకారంలో దర్శించుకుని పూజిస్తే విద్య, కీర్తి, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయి. అంతేకాదు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం వలన కీర్తి సంపదలు, లభిస్తాయని, శత్రువులు కూడా విలుగా మారుతారని, భక్తుల సకల సంకల్పాలు నెరవేరి విజయం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఏ రంగు వస్త్రం? ఏ పూలు?**
శరన్నవరాత్రుల్లో నాలుగో రోజు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిచ్చే అమ్మవారికి ఈ రోజు ఎరుపు రంగు లేదా బంగారు రంగు చీరను సమర్పించాలి. ఎర్ర కలువ పూలతో పూజించాలి.

**ఏ నైవేద్యం?**
శ్రీ మహా చండీ దేవికి ఈ రోజు కట్టు పొంగలి, చక్కెర పొంగలి, కదంబం, పులిహోర, లడ్డులు, రవ్వ కేసరి వంటి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించాలి.

**పఠించాల్సిన గ్రంథాలు**
శరన్నవరాత్రులలో నాలుగో రోజు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం కోసం దుర్గా సప్తశతి, చండీ సప్తశతి, లలితా సహస్రనామ స్తోత్రం, శ్రీదేవి ఖడ్గమాలా స్తోత్రం పఠించడం అత్యంత శుభప్రదం.

**ఈ శ్లోకం పఠించాలి**
యా చండీ మధుకైటభాదిదైత్యదలనీ యా మాహిషోన్మూలినీయా ధూమ్రేక్షణ చండముండమథనీ యా రక్తబీజాశనీ ।
శక్తిః శుంభ నిశుంభ దైత్యదలనీ యా స్మర్యతే యోగిభిఃసా మాం పాతు సరస్వతీ భగవతీ దుర్గా జగన్మంగళా ॥అనే శ్లోకాన్ని పఠించడం వలన శ్రీ మహా చండీ దేవి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందవచ్చు. మనం కూడా ఈ దేవి నవరాత్రుల్లో శ్రీ మహా చండీ దేవిని పూజించి దేవి అనుగ్రహాన్ని పొందుదాం.
ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నీలాచల పర్వతంపై వెలసిన మహా చండీ దేవి
రాక్షస సంహారం అనంతరం శ్రీ మహా చండీ దేవి హిమాలయ సానువుల్లో నీలాచల పర్వతంపై వెలసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉత్తరాఖండ్?లోని హరిద్వార్?లో నీలాచల పర్వతంపై వెలసి ఉన్న చండీదేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ క్షేత్రంలో శారదీయ నవరాత్రుల్లో వచ్చే అష్టమి, నవమి రోజుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.పూజా ఫలందేవి నవరాత్రులలో అమ్మవారిని చండీ దేవి అలంకారంలో దర్శించుకుని పూజిస్తే విద్య, కీర్తి, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయి. అంతేకాదు శ్రీ మహా చండీ దేవి అనుగ్రహం వలన కీర్తి సంపదలు, లభిస్తాయని, శత్రువులు కూడా విలుగా మారుతారని, భక్తుల సకల సంకల్పాలు నెరవేరి విజయం సిద్ధిస్తుందని విశ్వాసం.నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తొలి 13 బంతుల్లో 17.. ఆ తర్వాత 13 బంతుల్లో బీభత్సం.



న్యూజిలాండ్‌తో రెండో టీ20లో భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ అద్భుతమైన ఫినిషింగ్‌తో ఆకట్టుకున్నాడు. 181 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్న సమయంలో టీమిండియా వరుస వికెట్లు కోల్పోయి ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే తిలక్ క్రీజులో నిలదొక్కుకున్న తర్వాత మ్యాచ్ గమనమే మారిపోయింది.తిలక్ తన ఇన్నింగ్స్ తొలి 13 బంతుల్లో 17 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు పరిస్థితిని అర్థం చేసుకుంటూ వికెట్ కాపాడుకున్నాడు. అయితే ఆ తర్వాత తిలక్ బ్యాటింగ్‌లో ఒక్కసారిగా వేగం పెరిగింది.తిలక్ తన ఇన్నింగ్స్ తొలి 13 బంతుల్లో 17 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు పరిస్థితిని అర్థం చేసుకుంటూ వికెట్ కాపాడుకున్నాడు. అయితే ఆ తర్వాత తిలక్ బ్యాటింగ్‌లో ఒక్కసారిగా వేగం పెరిగింది.తర్వాతి 13 బంతుల్లోనే 34 పరుగులు రాబట్టాడు. అంటే ఇన్నింగ్స్ రెండో భాగంలో అతడి పరుగుల వేగం ఏ స్థాయిలో ఉందో ఈ గణాంకాలే చెబుతున్నాయి. బౌండరీలు, భారీ షాట్లతో న్యూజిలాండ్ బౌలర్లపై ఒత్తిడి పెంచాడు.తర్వాతి 13 బంతుల్లోనే 34 పరుగులు రాబట్టాడు. అంటే ఇన్నింగ్స్ రెండో భాగంలో అతడి పరుగుల వేగం ఏ స్థాయిలో ఉందో ఈ గణాంకాలే చెబుతున్నాయి. బౌండరీలు, భారీ షాట్లతో న్యూజిలాండ్ బౌలర్లపై ఒత్తిడి పెంచాడుముఖ్యంగా మ్యాచ్ కీలక దశలో తిలక్ చూపించిన దూకుడు టీమిండియాకు ఎంతో ఉపయోగపడింది. మరో ఎండ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి కూడా వేగంగా పరుగులు చేయడంతో భారత్ విజయానికి చేరువైంది.ముఖ్యంగా మ్యాచ్ కీలక దశలో తిలక్ చూపించిన దూకుడు టీమిండియాకు ఎంతో ఉపయోగపడింది. మరో ఎండ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి (చీఋఅంష్ట్ర ఖబఝితీ ఒక దశలో భారత్ ఓటమి ప్రమాదంలో ఉన్నట్లు కనిపించినా.. తిలక్, నితీశ్ కలిసి పరిస్థితిని పూర్తిగా మార్చేశారు. ఒత్తిడిలో ప్రశాంతంగా ఆడి, చివర్లో భారీ షాట్లతో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పిన తిలక్ వర్మ ఫినిషింగ్ ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఒక దశలో భారత్ ఓటమి ప్రమాదంలో ఉన్నట్లు కనిపించినా.. తిలక్, నితీశ్ కలిసి పరిస్థితిని పూర్తిగా మార్చేశారు. ఒత్తిడిలో ప్రశాంతంగా ఆడి, చివర్లో భారీ షాట్లతో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పిన తిలక్ వర్మ ఫినిషింగ్ ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 13 బంతులు -- 17 పరుగులు.. తర్వాతి 13 బంతులు -- 34 పరుగులు. తిలక్ వర్మ ఇన్నింగ్స్‌లో వచ్చిన ఈ వేగవంతమైన మార్పే అతడి అద్భుత ఫినిషింగ్‌కు నిదర్శనం.తొలి 13 బంతులు -- 17 పరుగులు.. తర్వాతి 13 బంతులు -- 34 పరుగులు. తిలక్ వర్మ ఇన్నింగ్స్‌లో వచ్చిన ఈ

# బంగారం కొనేవారికి బిగ్ అలర్ట్.. ధరల్లో స్వల్ప మార్పులు..



బంగారం, వెండి కొనుగోలు దారులకు ఊహించని పరిణామం ఎదురైంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నాయి. డాలర్ విలువ మారకం, అంతర్జాతీయ ఉద్రిక్తల కారణంగా ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు. అక్టోబర్ 24తో పోల్చుకుంటే అక్టోబర్ 25న ఆదివారం ఉదయం 6గంటలకు తులం బంగారం ధరపై రూ.100 వరకు పెరిగింది. శనివారం 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,42,470 దీనిపై రూ.100 పెరిగి ఆదివారం తులం ధర రూ.1,42,580కి చేరింది.ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:

హైదరాబాద్‌లో 24 క్యార్లె 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,730 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,850 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.వెండి ధరలు ఇలాఇక వెండి విషయానికొస్తే.. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,20,000గా ఉండగా అక్టోబర్ 24 శనివారం రోజు కిలో వెండి ధర రూ.2,19,900 వద్ద ట్రేడవుతోంది

# టీ20ల్లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డ్.. ఒకే ఏడాదిలో దుమ్మురేపాడుగా..

భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1000 టీ20ఐ పరుగులు పూర్తి చేసిన భారత మూడో బ్యాటర్‌గా నిలిచాడు.ఈ జాబితాలో అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్2022లో 1,164 పరుగులు, ఇషాన్ కిషన్ 2026లో 1,159 పరుగులు సాధించారు.1000ం టీ20ఐ పరుగులు.. 8 మంది మాత్రమే!ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1000 లేదా అంతకంటే ఎక్కువ టీ20ఐ పరుగులు సాధించడం అత్యంత అరుదైన ఘనత. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 8 మంది ఆటగాళ్లు మాత్రమే ఈ మైలురాయిని అందుకున్నారు. అభిషేక్ శర్మ 2026లో 1000 టీ20ఐ పరుగులు పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. ఈ ఘనత సాధించిన భారత మూడో ఆటగాడిగా నిలిచిన అభిషేక్.. ప్రపంచవ్యాప్తంగా ఈ రికార్డు సాధించిన 8వ క్రికెటర్‌గా నిలిచాడు.అభిషేక్ శర్మ ఈ జాబితాలో చేరడంతో భారత క్రికెట్‌లో మరోసారి యువ బ్యాటర్ల దూకుడు కనిపించింది. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో వేగంగా పరుగులు సాధించే అతడి సామర్థ్యానికి ఈ రికార్డు నిదర్శనంగా నిలిచింది.

భారత ఆటగాళ్ల రికార్డు-- సూర్కుమార్ యాదవ్ -- 1,164 పరుగులు (2022)-- ఇషాన్ కిషన్ -- 1,159 పరుగులు (2026)-- అభిషేక్ శర్మ -- 1,000ం పరుగులు (2026

ఒక క్యాలెండర్ ఇయర్‌లో 1000ం టీ20ఐ పరుగులు చేసిన 8వ ఆటగాడిగా అభిషేక్ శర్మ రికార్డు సృష్టించాడు.



# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త అప్‌డేట్

మీ మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ సరిగా లేకపోయినా, కాల్స్ తరచుగా కట్ అవుతున్నా, లేదా ఇంటర్నెట్ వేగం తక్కువగా ఉన్నా, ఇది కేవలం ఫోన్ వాడకంలోనే కాకుండా రోజువారీ పనులలో కూడా సమస్యగా మారవచ్చు. ఇటువంటి పరిస్థితిలో కంపెనీ తీసుకుంటున్న కొత్త ఏర్పాట్లు దీూచీూ వినియోగదారులకు చాలా ముఖ్యమైనవి కావచ్చు. దీూచీూ తన 4+ నెట్‌వర్క్‌ను విస్తరించి, 5+ వైపు అడుగులు వేయడానికి సన్నాహాలు చేస్తోంది. అంతేకాకుండా నెట్‌వర్క్ సమాచారం అందించడానికి, ఫిర్యాదులను నమోదు చేయడానికి, సైబర్‌సెక్యూరిటీని మెరుగుపరచడానికి కొత్త కార్యక్రమాలను అమలు చేస్తోంది.ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026 సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ విస్తరణపై మాట్లాడారు. తమ టెలికమ్యూనికేషన్స్ సంస్థ అనేక వినియోగదారు, నెట్‌వర్క్-స్థాయి ప్లాట్‌ఫారమ్‌లను ప్రారంభిస్తూ, తదుపరి తరం మొబైల్ కనెక్టివిటీ వైపు వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు4+ నెట్‌వర్క్ తర్వాత 5+ కోసం సన్నాహాలు:బీఎస్ఎన్ఎల్ తన స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 4+ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. ఈ సంస్థ తన నెట్‌వర్క్ పరిధిని విస్తరించడం, టెలికాం సేవలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. 5+ కోసం కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే, ఈ సమాచారంలో 5+ సేవలను ప్రారంభించేందుకు ఎలాంటి ఖచ్చితమైన తేదీని వెల్లడించలేదు. అందువల్ల వినియోగదారులు ప్రస్తుతానికి 5+ ప్రారంభం కోసం వేచి చూడాల్సి ఉంటుంది. తన వాణి చాట్‌బాట్‌ను మెరుగుపరచడానికి కూడా కృషి చేస్తోంది. దీని ముఖ్య ఉద్దేశ్యం వినియోగదారులకు వారి ప్రాంతంలోని నెట్‌వర్క్ స్థితి గురించి సమాచారం అందించడం, వాయిస్ ద్వారా ఫిర్యాదులు చేయడానికి వీలు కల్పించడం. సులభంగా చెప్పాలంటే, నెట్‌వర్క్ సమస్యలను తెలియజేయడానికి వినియోగదారులు ఇకపై కేవలం టెక్స్ట్ మెసేజ్‌లపై మాత్రమే ఆధారపడాల్సిన అవసరం ఉండదు.అయితే ఈ ఫీచర్లు అప్‌గ్రేడ్ అవుతున్నాయి. అవి ప్రతి




వినియోగదారునికి పూర్తిగా అందుబాటులో ఉన్నాయని భావించడం సరికాదు. నెట్‌వర్క్ పనితీరును పర్యవేక్షించడం, నివేదికలను అందించడం సమస్యలను గుర్తించడంలో సహాయపడతాయి. కానీ అవి త్వరిత పరిష్కారానికి హామీ ఇవ్వవు.నెట్‌వర్క్ భద్రతను మెరుగుపరచడానికి బీఎస్ఎన్ఎల్, సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన సప్తాంగ్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ చొరవ, నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను విశ్లేషించడానికి, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడానికి ఏఐ (ూ×), మెషిన్ లెర్నింగ్‌ను ఉపయోగించుకుంటుంది. సైబర్ ముప్పులను గుర్తించి వేగంగా స్పందించడంలో సహాయపడటమే దీని లక్ష్యం. అయితే ఇటువంటి వ్యవస్థ అన్ని రకాల ఆన్‌లైన్ మోసాల నుండి పూర్తి రక్షణను తప్పనిసరిగా అందించదు.

# ఒకట్రెండు కాదు.. షఫాలీ, స్మృతిల వేటకు ఎన్ని రికార్డులు బద్దలయ్యాయో తెలుసా..?

జింబాబ్వేపై రెండో టీ20లో 9 వికెట్ల ఘన విజయం సాధించిన భారత మహిళల జట్టు పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. షఫాలీ వర్మ 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో 2026లో అత్యధిక టీ20 అంతర్జాతీయ పరుగుల రికార్డు సృష్టించగా, స్మృతి మంధాన కూడా 821 పరుగులతో ప్రత్యేక జాబితాలో నిలిచింది. భారత్ వరుసగా 10 టీ20 విజయాలు సాధించి మరో కొత్త రికార్డు నమోదు చేసింది.షఫాలీ వర్మకు అగ్రస్థానం.. మంధాన కూడా టాప్‌లో..జింబాబ్వేపై కేవలం 25 బంతుల్లో 55 పరుగులు చేసిన షఫాలీ వర్మ 2026 క్యాలెండర్ ఇయర్‌లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 922 పరుగులకు చేరుకుంది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాటర్‌గా నిలిచింది.ఈ జాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ 824 పరుగులతో రెండో స్థానంలో ఉంది. భారత స్టార్ స్మృతి మంధాన 821 పరుగులతో మూడో స్థానంలో నిలిచింది. హాంకాంగ్‌కు చెందిన నటాషా మైల్స్ 800 పరుగులు చేయగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఈషా ఓజా 2025లో 779 పరుగులు చేసింది. హాంకాంగ్ బ్యాటర్ యాస్మిన్ దస్వానీ కూడా 2026లో 779 పరుగులు సాధించింది.భారత్‌కు వరుసగా 10 టీ20 విజయాలు.జింబాబ్వేపై విజయం భారత మహిళల జట్టుకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 10వ విజయం. 2026లో మొదలైన ఈ విజయాల పరంపర కొనసాగుతోంది.ఇంతకుముందు భారత్ వరుసగా 7 విజయాలు 2018లో సాధించింది. 2012-13, 2016-18, 2019-20, 2025-26 మధ్య ఆరేసి వరుస విజయాల రికార్డులు ఉన్నాయి.2026లో భారత్‌కు 17 టీ20 విజయాలు..ఒక క్యాలెండర్ ఇయర్‌లో భారత్ సాధించిన అత్యధిక టీ20 అంతర్జాతీయ విజయాల రికార్డు కూడా 2026లో నమోదైంది. ఈ ఏడాది భారత మహిళల జట్టు 17 విజయాలు సాధించింది.2018లో 16 విజయాలు, 2024లో 15 విజూలు సాధించిన రికార్డులు గతంలో ఉన్నాయి.వరుస ఓటముల్లో జింబాబ్వే..వరోవైపు జింబాబ్వే మహిళల జట్టుకు ఇది వరుసగా 22వ టీ20 అంతర్జాతీయ ఓటమి. 2025లో మొదలైన ఈ పరాజయాల పరంపర ఇంకా కొనసాగుతోంది.ఈ జాబితాలో ఎస్వాటిని 26 వరుస ఓటములతో అగ్రస్థానంలో ఉంది. మంగోలియా కూడా 2023-26 మధ్య 26 వరుస ఓటములు ఎదుర్కొంది. లెసోతో 20, బల్గేరియా 20 వరుస ఓటములతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సిక్సర్లలో షఫాలీ, మంధాన ఆధిపత్యం.భారత మహిళల టీ20 అంతర్జాతీయ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ల జాబితాలో షఫాలీ వర్మ 111 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉంది. స్మృతి మంధాన 109 సిక్సర్లతో రెండో స్థానంలో ఉంది. హర్మన్‌ప్రీత్ కౌర్ 92కు పైగా సిక్సర్లు బాదగా, రిచా ఘోష్ 53 సిక్సర్లు కొట్టింది.



# ఎయిర్‌టెల్ రూ. 200 ప్యాక్ ప్రయోజనకరమేనా?

సినిమాలు, షోలు స్ట్రీమింగ్ చేసేంత సమయాన్నే యూట్యూబ్ చూసే ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం ఎయిర్‌టెల్ మరో ఆప్షన్‌ను అందిస్తోంది. ఈ టెలికాం ఆపరేటర్ రూ. 200 ఎంటర్‌టైన్‌మెంట్ టాప్-అప్‌ను ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా యూట్యూబ్ ప్రీమియంతో పాటు 30+దీ డేటా, 28 రోజుల పాటు 20కి పైగా ాఖ ప్లాట్‌ఫామ్‌లకు యాక్సెస్ లభిస్తుంది.ఈ కొత్త ప్యాక్ ఒక నెల జియోహాట్‌స్టార్ యాక్సెస్‌ను అందించే ఎయిర్‌టెల్ ఇటీవలి రూ. 48 రీఛార్జ్ ప్యాక్‌ను అనుసరిస్తుంది. ఈ తాజా ఆఫర్, యూట్యూబ్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్‌ను అనేక స్ట్రీమింగ్ సేవలతో ఒకే రీఛార్జ్‌లో బండిల్ చేయడం ద్వారా విస్తృతమైన విధానాన్ని అవలంబిస్తుంది. అయినప్పటికీ ఇది సాధారణ ప్రీపెయిడ్ ప్లాన్‌కు ప్రత్యామ్నాయం కాదు.ఎయిర్‌టెల్ రూ. 200 టాప్-అప్ ప్యాక్ ప్రయోజనాలు:రూ. 200 ప్యాక్‌లో 30+దీ హై-స్పీడ్ డేటా, 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. దీని ప్రధాన ఆకర్షణ యూట్యూబ్ ప్రీమియం. ఇది వీడియోల నుండి యాడ్స్‌ను తొలగించి, బ్యాక్‌గ్రౌండ్ ప్లేబ్యాక్, ఆఫ్‌లైన్ డౌన్‌లోడ్స్‌ను అందిస్తుంది. సబ్‌స్క్రైబర్‌లకు యూట్యూబ్ మ్యూజిక్ ప్రీమియం కూడా అందుబాటులో ఉంటుంది. ఈ ాఖ బండిల్‌లో ప్రైమ్ వీడియో, జియోహాట్‌స్టార్, జీ5 ప్రీమియం, సోనీలివ్‌లతో పాటు మరో 18కి పైగా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లు కూడా ఉన్నాయి. ప్రతి సర్వీస్‌కు విడివిడిగా డబ్బు చెల్లించే బదులు, యూట్యూబ్, పలు స్ట్రీమింగ్ యాప్‌ల మధ్య మారే వినియోగదారులకు ఈ ప్యాక్ ఉపయోగకరంగా ఉంటుంది.అయితే, ఇందులో ఒక ముఖ్యమైన మెలిక ఉంది. ఈ రూ. 200 రీఛార్జ్ అనేది ఒక ఎంటర్‌టైన్‌మెంట్ యాడ్-ఆన్ మాత్రమే. ప్రత్యేక ప్రీపెయిడ్ ప్లాన్ కాదు. దీనిలో కాలింగ్ లేదా ామీూ ప్రయోజనాలు ఉండవు. అందుకే దీనిని




ఉపయోగించడానికి వినియోగదారులు తప్పనిసరిగా యాక్టివ్ ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ బేస్ ప్లాన్‌ను కలిగి ఉండాలి.రీఛార్జ్ చేసిన తర్వాత, వినియోగదారులు ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ లేదా ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ ప్లాన్‌ల వెబ్‌సైట్ ద్వారా యూట్యూబ్ ప్రీమియంను మాన్యువల్‌గా క్లెయిమ్ చేసుకోవాలి. వారు రివార్డ్స్, ాఖం విభాగానికి వెళ్లి, యూట్యూబ్ ప్రీమియంను కనుగొని, క్లెయిమ్ ఆప్షన్‌ను ట్యాప్ చేయవచ్చు. ఈ సబ్‌స్క్రిప్షన్ ప్యాక్ 28 రోజుల వ్యాలిడిటీ వరకు ఉంటుంది. దీనిని ఉపయోగించడం కొనసాగించడానికి, వినియోగదారులు మళ్లీ రీఛార్జ్ చేసి, ఈ ప్రయోజనాన్ని క్లెయిమ్ చేసుకోవాలి.

# అలాంటి మహిళలకు ఇదే నా వార్నింగ్.. ఆ ప్రవర్తన సరికాదు.. రామ్ చరణ్ సతీమణి ఉపాసన హెచ్చరిక..



యాంకర్ సుమ కనకాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఫెస్టివల్స్ ఫర్ జాయ్ 5వ వార్షికోత్సవ వేడుకలు మహిళా సాధికారత, ఐక్యతకు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైస్ చైర్మన్ ఉపాసన కొణిదెల ముఖ్య అతిథిగా హాజరై, స్ఫూర్తిదాయకమైన కామెంట్స్ చేశారు. వైజాగ్ నుండి వచ్చిన హైమ గారు ఉపాసనకు ప్రత్యేకమైన ఖాదీ చీరను బహుకరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఉపాసన తన ప్రసంగాన్ని ప్రారంభించకముందు, కార్యక్రమ నిర్వాహకురాలు సుమ కనకాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, “ఐయామ్ స్టక్ ఇన్ ఎక్సలెన్స్” అని సుమ అన్న మాటలను గుర్తు చేసుకున్నారు. సుమ కనకాల శక్తివంతమైన, ఆత్మవిశ్వాసం కలిగిన, విజయవంతమైన మహిళ అని ప్రశంసించారు. “ఆమెలో ఆత్మవిశ్వాసం ఆమె నుండే వచ్చింది, మనమంతా ఆమె నుండి స్ఫూర్తి పొందుతాము” అని ఉపాసన పేర్కొన్నారు. అనేక ఆడియో ఫంక్షన్లలో సుమ షోను ఎంత సమర్థవంతంగా నడిపిస్తారో, ఆమె ఎంత మంది హృదయ స్పందనలను ఎంత సునాయాసంగా నిర్వహిస్తారో ఆమె వివరించారు. అనంతరం, ఉపాసన తన కీలక సందేశాన్ని అందించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఒక లోతైన సమస్యను ఆమె ప్రస్తావించారు. కొందరు మహిళలు తమ సొంత విజయాల కోసం, లేదా బలహీనమైన పురుషుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఇతర మహిళలను తొక్కేస్తున్నారని ఆమె హెచ్చరించారు. ఈ ప్రవర్తన సరికాదని, “ఒక మహిళ నొప్పి మరొక మహిళ విజయం కాకూడదు” అని అన్నారు.హిళలందరూ కలిసికట్టుగా ఉండాలని,పురుషుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఇతర మహిళలను ఒకరికొకరు మద్దతునిచ్చుకుంటేనే పురోగమించగలరని ఉపాసన పిలుపునిచ్చారు. “మనం కలిసి ఎదగాలంటే, మనం కలిసి ఉండాలి, మన ఆలోచన “ఒక మహిళ నొప్పి మరొక మహిళ విజయం కాకూడదు” అని అన్నారు.హిళలందరూ కలిసికట్టుగా ఉండాలని, ఒకరికొకరు మద్దతునిచ్చుకుంటేనే పురోగమించగలరని ఉపాసన పిలుపునిచ్చారు. “మనం కలిసి ఎదగాలంటే, మనం కలిసి ఉండాలి, మన ఆలోచన విధానం మారాలి” అని ఆమె స్పష్టం చేశారు. స్వార్థం లేకుండా మహిళలను ప్రోత్సహించే వారితోనే తాను నిరంతరం ఉంటానని, అన్యాయం చేసిన వారికి కూడా మారడానికి, కోలుకోవడానికి ఒక అవకాశం ఇస్తానని ఉపాసన తెలిపారు. సానుకూల దృక్పథంతో, మహిళలు ఒకరినొకరు శక్తివంతం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆమె చెప్పారు.

## దుమ్మురేపుతున్న ప్రభాస్ ఫౌజీ గ్లింప్స్.



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. సాలార్ 2, కల్కి 2, ఫౌజీ, స్పిరిట్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. తాజాగా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ‘ఫౌజీ’ చిత్ర గ్లింప్స్ (ఫైల్ నంబర్ 25) విడుదల చేశారు. 23న రాత్రి 9:30 గంటల ప్రాంతంలో విడుదల చేసిన ఈ రెండున్నర నిమిషాల గ్లింప్స్, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లో ప్రభాస్ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్లు ఒకెత్తయితే, వాటిని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నోటి ద్వారా చెప్పించడం మరొక ఎత్తు. హిట్లర్, సుభాష్ చంద్రబోస్ ఇద్దరూ కలిసి ఒక భారతీయ గూఢచారి గురించి చర్చించుకోవడం, ఆ గూఢచారే మన ‘ఫౌజీ’ అని చూపించడం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.గ్లింప్స్ ద్వారా దర్శకుడు కథ యొక్క నేపథ్యాన్ని చాలా ఆసక్తికరంగా పరిచయం చేశారు. గ్లింప్స్‌లోని హిట్లర్, సుభాష్ చంద్రబోస్ విజువల్స్ చాలా సహజంగా, అచ్చం నిజమైన నాయకుల్లా కనిపించడంతో చాలామంది ఇవి ఏఐ సాయంతో క్రియేట్ చేసిన పాత్రలని అనుకున్నారు. అయితే, ఇవి ఏఐ విజువల్స్ కావు, నిజమైన నటులే ఈ పాత్రల్లో జీవించారు. ముఖ్యంగా సుభాష్ చంద్రబోస్ పాత్రలో అచ్చుగుద్దినట్లు సరిపోయిన ఆ నటుడు ఎవరో తెలుసా.?ఆయన మరాఠీ నటుడు సుభోద్ బావే. మరాఠీ చిత్ర పరిశ్రమలో సుభోద్ బావేకు విశేషమైన గుర్తింపు ఉంది. ఆయన కేవలం నటుడే కాదు... రచయిత, దర్శకుడు మరియు నిర్మాత కూడా.. నాటకాల నుంచి సినిమాల వరకు 1990ల కాలంలో నాటక రంగంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన సుభోద్, 2002 నుంచి మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించడం మొదలుపెట్టారు. కొంకణీ, మలయాళ భాషల్లోనూ మంచి పాత్రలు పోషించారు. కత్యార్ ఖల్జత్ గుసాలీ అనే సూపర్ హిట్ సినిమాతో ఆయన దర్శకుడిగా మారారు మారారు. 2015లో వచ్చిన ‘లోక్‌మాన్య: ఏక్ యుగపురుష్’ చిత్రంలో స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర తిలక్ పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు ‘ఫౌజీ’ చిత్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్

## మాటలు రాని అమ్మాయి సినిమాల్లోకి..



సినిమా రంగంలో సక్సెస్ సాధించాలంటే అందం, అభినయం, హైట్ మాత్రమే కాదు.. ప్రతిభతో పాటు పట్టుదల, కష్టపడే తత్వం కూడా ఉండాలి. ఈ విషయాన్ని ఎంతోమంది నటీనటులు నిరూపించారు. అలాంటి వారిలో నటి అభినయ ఒకరు. పుట్టుకతోనే వినికిడి లోపం ఉన్నప్పటికీ, తన అద్భుతమైన హావభావాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ నటిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నో సినిమాల్లో కీలక పాత్రలు పోషించి తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అయితే అభినయ ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఆమె కష్టం మాత్రమే కాదు.. కుటుంబం అందించిన అండదండలు కూడా ఉన్నాయి. అభినయ జీవిత ప్రయాణం అంత సులభంగా సాగలేదు. చిన్నతనం నుంచే వినికిడి సమస్యను ఎదుర్కొన్న ఆమెకు కుటుంబమే అతిపెద్ద బలంగా నిలిచింది. ముఖ్యంగా ఆమె తండ్రి ఆనంద్.. కూతురిలోని ప్రతిభను గుర్తించి, ఆమెను సినీ పరిశ్రమకు పరిచయం చేయాలని నిర్ణయించుకున్నారు.అయితే వినికిడి, మాటల సమస్య ఉన్న అమ్మాయిని సినిమాల్లోకి తీసుకురావాలనే ఆలోచనను చాలామంది వ్యతిరేకించారు. ఆమెతో సినిమాలు చేయడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఆనంద్ మాత్రం తన ప్రయత్నాలను ఆపలేదు. అభినయను నటిగా నిలబెట్టేందుకు ఆమె తండ్రి ఆనంద్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. కూతురిలోని ప్రతిభపై నమ్మకంతో అవకాశాల కోసం ప్రయత్నించారు. ఆమెకు సరైన పాత్రలు దక్కేలా కథల ఎంపిక నుంచి షూటింగ్ షెడ్యూళ్ల వరకు పలు విషయాల్లో సహకరించారు. మరోవైపు, అభినయ తల్లి కూడా ఆమె నటనకు అవసరమైన సన్నాహాల్లో కీలక పాత్ర పోషించారు.అయితే వినికిడి, మాటల సమస్య ఉన్న అమ్మాయిని సినిమాల్లోకి తీసుకురావాలనే ఆలోచనను చాలామంది వ్యతిరేకించారు. ఆమెతో సినిమాలు చేయడం సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఆనంద్ మాత్రం తన ప్రయత్నాలను ఆపలేదు. అభినయను నటిగా నిలబెట్టేందుకు ఆమె తండ్రి ఆనంద్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. కూతురిలోని ప్రతిభపై నమ్మకంతో అవకాశాల కోసం ప్రయత్నించారు. ఆమెకు సరైన పాత్రలు దక్కేలా కథల ఎంపిక నుంచి షూటింగ్ షెడ్యూళ్ల వరకు పలు విషయాల్లో సహకరించారు. మరోవైపు, అభినయ తల్లి కూడా ఆమె నటనకు అవసరమైన సన్నాహాల్లో కీలక పాత్ర పోషించారు.

## బిగ్‌బాస్10లో ఊహించని ట్విస్టులు.. హౌస్ నుంచి ఆమె అవుట్.!



తెలుగు రియాలిటీ షో బిగ్‌బాస్ హౌస్ ఎప్పటికప్పుడు కొత్త మలుపులతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. గత వారం ఎలిమినేషన్ ప్రక్రియలో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. అసలైతే షాలిని హౌస్ నుంచి బయటకు వెళ్లాల్సి ఉండగా.. బిగ్‌బాస్ ఆమెను సీక్రెట్ రూమ్‌కి పంపించారు. ఆ తర్వాత నామినేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత షాలిని తిరిగి హౌస్‌లోకి తీసుకురావడంతో ఈ వారం ఆమె నామినేషన్ల నుంచి సేవ్ అయిపోయింది. షాలిని గత వారం ఎలిమినేట్ కాకపోవడంతో, ఈ వారం హౌస్‌లో డబుల్ ఎలిమినేషన్ ఉండే అవకాశం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది. అందుకు తగ్గట్టుగానే మొదటి వికెట్ పడిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ వారానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియలో పలువురు కంటెస్టెంట్లు ప్రమాదంలో చిక్కుకున్నారు.నామినేషన్లలో ఉన్న సభ్యులు: రోహిత్, త్రిగుణ్, రామకృష్ణ, అమన్, శ్వేత నాయుడు, వర్షిణి, వంశీ, సుధీర్, ఝాన్సీ, శివ, దక్షి, నీతూ మాస్టర్. హౌస్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ‘గోట్’ టాస్క్‌లో గెలిచిన అమన్, త్రిగుణ్, ముకేశ్, దేబ్జానీ, నీతూ మాస్టర్‌లు ఈ వారంతో పాటు వచ్చే వారం కూడా నామినేషన్ల నుంచి పూర్తిగా సేవ్ అయ్యారు. అలరించడానికి వచ్చిన కంటెస్టెంట్లకు సంబంధించి తాజా ఓటింగ్ సరళి చూస్తే ఆసక్తికరమైన విషయాలు వెల్లడవుతున్నాయి. ఓటింగ్ పరంగా రోహిత్ మొదటి స్థానంలో దూసుకుపోతున్నట్లు తెలుస్తోంది. ఆయన తర్వాతి స్థానాల్లో త్రిగుణ్, రామకృష్ణ, అమన్, ఝాన్సీ, వర్షిణి, సుధీర్, వంశీ వరుస క్రమంలో కొనసాగుతున్నారు. ఇక

## మహేష్ బాబు వారణాసిలో మరో సర్‌ప్రైజ్..



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కథ, విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు, ప్రపంచ నిర్మాణం ఇలా ప్రతి అంశంలోనూ కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దుతున్నారని టాక్. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. వారణాసిలోని కొన్ని కీలక సన్నివేశాల కోసం ప్రత్యేకమైన భాషను, లిపిని రూపొందించినట్లు సమాచారం.కథలోని ఒక ప్రత్యేక ప్రపంచాన్ని మరింత సహజంగా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించేలా చూపించేందుకు ఈ కొత్త భాషను ఉపయోగించనున్నారనే ప్రచారం జరుగుతోంది. రాజమౌళి గతంలో బాహుబలి కోసం కిలికి అనే ప్రత్యేక భాషను సృష్టించిన విషయం తెలిసిందే. సినిమాలోని కల్పిత ప్రపంచానికి తగ్గట్టుగా ఆ భాషను రూపొందించడం అప్పట్లో ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించింది. ఇప్పుడు వారణాసి కోసం కూడా అలాంటి ప్రయోగమే చేస్తున్నారనే వార్త సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది.

## కోట్ల ఆస్తిపాస్తులున్న ఆటోలో తిరుగుతున్న స్టార్ హీరోయిన్..



సినీ తారల జీవితం అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది లగ్జరీ కార్లు, ఖరీదైన దుస్తులు, బ్రాండెడ్ వాచీలు, విలాసవంతమైన ఇళ్లు. వెండితెరపై తమ నటనతో ప్రేక్షకులను అలరించే సెలబ్రిటీలు నిజ జీవితంలోనూ ఎంతో విలాసంగా జీవిస్తుంటారని చాలామంది భావిస్తారు. అయితే కొందరు మాత్రం ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా ఉండటానికి ఇష్టపడతారు. ఓ స్టార్ హీరోయిన్ ఆటోలో ప్రయాణిస్తున్న వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన రకుల్ ప్రీత్ సింగ్. రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన రకుల్ ప్రీత్ సింగ్. రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.తక్కువ సమయంలోనే మంచి క్రేజ్ సంపాదించిన ఈ భామ.. పలువురు అగ్ర హీరోల సరసన నటించి ప్రేక్షకులను అలరించింది. తన అందం, నటనతో అభిమానులను సంపాదించుకుంది. టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత రకుల్ బాలీవుడ్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. హిందీ సినిమాల్లో నటిస్తూ అక్కడా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నించింది.తక్కువ సమయంలోనే మంచి క్రేజ్ సంపాదించిన ఈ భామ.. పలువురు అగ్ర హీరోల సరసన నటించి ప్రేక్షకులను అలరించింది. తన అందం, నటనతో అభిమానులను సంపాదించుకుంది. టాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత రకుల్ బాలీవుడ్‌లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. హిందీ సినిమాల్లో నటిస్తూ అక్కడా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613